తెలంగాణ
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
వరంగల్ | సోమవారం-08-సెప్టెంబర్-2025 | సంపుటి : 3 | సంచిక : 103 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in

## ఫిరాయింపు ఆరోపణల నడుమ
# సీఎం రేవంత్ భరోసా

- సుప్రీంకోర్టు డెడ్‌లైన్ మధ్యలో భేటీ
- స్పీకర్ నోటీసుల గడువు ముగియనున్న వేళ
- వ్యూహరచన కోసం సీఎం రేవంత్‌తో సమావేశం
- డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు, అదనపు అడ్వకేట్ జనరల్ రజనీకాంత్‌రెడ్డి కూడా హాజరు
- తాము పార్టీ మారలేదని సమాధానం ఇవ్వాలని నిర్ణయం
- సీఎం నుంచి పూర్తి భరోసా



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు):

రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి పార్టీ ఫిరాయించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న 9 మంది ఎమ్మెల్యేలు ఆదివారం రాత్రి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్‌లోని క్యాంపు కార్యాలయంలో దాదాపు గంటకు పైగా జరిగిన ఈ సమావేశానికి ఎమ్మెల్యేలతో పాటు కాంగ్రెస్ పార్టీ పెద్దలు, న్యాయ నిపుణులు కూడా హాజరు కావడం విశేషం.

వీరి అనర్హత విషయంలో సుప్రీంకోర్టు డెడ్‌లైన్ విధించడం, సుప్రీం ఆదేశాల మేరకు పార్టీ ఫిరాయింపుపై జవాబు చెప్పాలని అసెంబ్లీ స్పీకర్ జారీ చేసిన నోటీసుల గడువు ముగుస్తుండడం, మరోవైపు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఆ పది నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలకు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో సీఎంతో ఫిరాయింపు ఎమ్మెల్యేల భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది.

మిగతా 2లో..

# రిజర్వేషన్లకు చట్టబద్ధత తర్వాతే ఎన్నికలకు

- బీసీ రిజర్వేషన్లకు బండి సంజయ్, కిషన్‌రెడ్డిలే అడ్డు
- బీజేపీ బండారం బయట పెట్టేందుకే 15న కామారెడ్డిలో సభ
- పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్



వివరాలు 2లో..

# వరంగల్‌లో కుండపోత



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు):

వరంగల్‌లో ఆదివారం ఉదయం కురిసిన భారీ వర్షం నగర జనజీవనాన్ని అస్తవ్యస్తం చేసింది. రైల్వే అండర్‌బ్రిడ్జి కింద భారీగా వరద నీరు నిలిచిపోవడంతో రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. భారీ వరద ప్రభావాన్ని అంచనా వేయకుండా ఇద్దరు డ్రైవర్లు అజాగ్రత్తగా నడపడంతో రైల్వే అండర్ బ్రిడ్జి కింద నిలిచిపోయాయి. సమాచారం తెలుసుకున్న మిల్స్ కాలనీ పోలీసులు ఉస్మాన్, నరేష్, సాయి కృష్ణ హుటా హుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. రెండు ఆర్టీసీ బస్సుల్లో సుమారు 60 మంది ప్రయాణికులను స్థానికుల సహాయంతో సురక్షితంగా రక్షించారు. చిన్నారులను, వృద్ధులను భుజాల మీద ఎత్తుకొని బయటికి తీసుకొచ్చారు. ఈ ఘటనలో మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఉస్మాన్ కాలుకు గాయమై తీవ్రంగా రక్త స్రావం కావడంతో నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు హెడ్ కానిస్టేబుల్ కాలుకు ఆరు కుట్లు వేశారు.

- తెల్లవారుజామునే వర్షం విరుచుకుపాటు
- లోతట్టు కాలనీలు జలమయంగా మారిన దృశ్యం
- రోడ్లు చెరువుల్లా – వాహనదారులు ఇబ్బందులు
- ఆర్టీసీ బస్సులు వరదలో చిక్కుకున్న ఘటన
- రక్షణ చర్యలు – 50 మందిని కాపాడిన సిబ్బంది



ఆదివారం ఉదయం కురిసిన ఎడతెరిపిలేని వర్షం కారణంగా వరంగల్‌లోని రైల్వే అండర్‌బ్రిడ్జి కిందకి భారీగా వరద నీరు చేరింది. అయితే, డ్రైవర్ల అత్యుత్సాహంతో రెండు ఆర్టీసీ బస్సులు వరద నీటిలోకి ప్రవేశించాయి. దీంతో, ఇంజిన్లు ఆగిపోయి బస్సులు అక్కడే నిలిచిపోయాయి.

మిగతా 2లో..

# తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ..

బీసీ యునైటెడ్ ఫ్రంట్
ఈ నెల 17న ప్రకటిస్తున్నట్లు వెల్లడి



2లో

# మూసీ పునరుజ్జీవానికి శ్రీకారం

- రూ.7,658 కోట్లతో గోదావరి తాగునీటి ప్రాజెక్టు ఫేజ్-2, 3 పథకాలకు నేడు శంకుస్థాపన చేయనున్న సీఎం రేవంత్‌రెడ్డి
- మల్లన్నసాగర్ నుంచి 20 టీఎంసీల నీటి తరలింపు
- మూసీకి 2.5.. హైదరాబాద్ తాగునీటికి 17.5 టీఎంసీలు
- ఓఆర్ఆర్ ఫేజ్-2 తాగునీటి సరఫరానూ ప్రారంభించనున్న సీఎం




హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు):

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన కలల ప్రాజెక్టుగా చేపట్టిన మూసీ పునరుజ్జీవ పనులకు నేడు శ్రీకారం చుట్టనున్నారు. ఇందులో భాగంగా రూ.7,360 కోట్లతో ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ చెరువులను మంచినీటితో నింపేందుకు ఉద్దేశించిన గోదావరి తాగునీటి ప్రాజెక్టు ఫేజ్ 2, 3 పథకాలకు సీఎం శంకుస్థాపన చేయనున్నారు. దీంతోపాటు ఓఆర్ఆర్ ఫేజ్ 2లోని ప్రాంతాలకు తాగునీటి సరఫరా కోసం చేపట్టిన ప్రాజెక్టులో నిర్మించిన 15 కొత్త రిజర్వాయర్లను ప్రారంభించనున్నారు.

మిగతా 2లో..



# నెల్లుట్ల రమాదేవికి కాళోజీ సాహిత్య పురస్కారం

రేపు రవీంద్రభారతిలో అవార్డు ప్రదానం

2లో

రచయిత్రిగా, కవయిత్రిగా, కార్టూనిస్ట్‌గా బహుముఖ ప్రజ్ఞ
రమాయణం పేరిట 'నమస్తే తెలంగాణ'లో రచనలు

# 800డ్రోన్లతో ఉక్రెయిన్‌పై విరుచుకుపడ్డ రష్యా..

## ఇప్పటి వరకు ఇదే అతిపెద్ద దాడి

5లో

# కనువిందు చేసిన సంపూర్ణ చంద్ర గ్రహణం

### భారత్‌లో ఆదివారం రాత్రి 9.56 గంటలకు మొదలైన గ్రహణం అర్ధరాత్రి 1.26 గంటలకు వీడింది...

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు):

సంపూర్ణ చంద్ర గ్రహణం కనువిందు చేసింది. భారత్‌లో ఆదివారం రాత్రి 9.56 గంటలకు మొదలైన గ్రహణం అర్ధరాత్రి 1.26 గంటలకు వీడింది. చంద్రుడు పూర్తిగా భూమి నీడకు వెళ్లిపోయి 82 నిమిషాల పాటు ఎర్రబారి కనిపించాడు. అనేకమంది ఈ ఖగోళ వింతను ఆసక్తిగా తిలకించారు. 2022 తర్వాత భారత్‌లో అత్యంత ఎక్కువ సేపు కనిపించిన సంపూర్ణ చంద్రగ్రహణం ఇదే కావడం విశేషం. గ్రహణం సందర్భంగా రాష్ట్రంలోని ఆలయాలను ప్రత్యేక పూజల అనంతరం ఆదివారం మధ్యాహ్నామే మూసివేశారు. సోమవారం తెల్లవారుజామున సంప్రోక్షణ చేసిన తర్వాత తిరిగి తెరవనున్నారు. భద్రాచలంలోని శ్రీసీతా రామచంద్రస్వామి ఆలయ తలుపులను ఆదివారం మధ్యాహ్నాం ఒంటిగంటకు మూసివేశారు.

మిగతా 2లో..



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# మూసీ పునరుజ్జీవానికి శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)



కాగా, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును హైబ్రిడ్ యాన్యునిటీ మోడ్ (హ్యామ్) విధానంలో చేపడుతున్నారు. ఇందుకోసం ప్రభుత్వం 40 శాతం పెట్టుబడి పెట్టనుండగా, కాంట్రాక్టు సంస్థ 60 శాతం నిధులను సమకూర్చుకోనుంది. పనులు ప్రారంభమైన తరువాత నుంచి రెండేళ్లలో ప్రాజెక్టును పూర్తిచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాజెక్టులో భాగంగా మల్లన్నసాగర్ రిజర్వాయర్ నుంచి 20 టీఎంసీల నీటిని తరలిస్తారు. వీటిలో మూసీ పునరుజ్జీవానికి 2.5 టీఎంసీల నీటిని కేటాయించి.. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జంట జలాశయాలను నింపనున్నారు. మిగతా 17.5 టీఎంసీలను హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాలకు వినియోగించనున్నారు. నీటి తరలింపు మార్గం మధ్యలో ఉన్న 7 చెరువులను కూడా నింపుతారు. 2027 డిసెంబరు నాటికి హైదరాబాద్ తాగునీటి అవసరాలు తీర్చేందుకు, ప్రతిరోజూ నల్లా నీటిని సరఫరా చేసేందుకు ఈ ప్రాజెక్టును ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకుంది.

ఓఆర్ఆర్ ఫేజ్ 2లో భాగంగా జీహెచ్ఎంసీ, ఓఆర్ఆర్ పరిధిలోని మునిసిపాలిటీలు, మునిసిపల్ కార్పొరేషన్లు, గ్రామపంచాయతీలకు తాగునీటి సరఫరా కోసం రూ.1,200 కోట్లతో చేపట్టిన ప్రాజెక్టు ఇప్పటికే పూర్తయింది. ఈ ప్రాజెక్టులో మొత్తం 71 రిజర్వాయర్లను నిర్మించగా.. వీటిలో 15 కొత్త రిజర్వాయర్లను సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం ప్రారంభించనున్నారు. వీటి ద్వారా సరూర్‌నగర్, మహేశ్వరం, శంషాబాద్, హయత్‌నగర్, ఇబ్రహీంపట్నం, ఘట్‌కేసర్, కీసర, రాజేంద్రనగర్, షామీర్‌పేట, మేడ్చల్, కుత్బుల్లాపూర్, ఆర్‌సీ పురం, పటాన్‌చెరు, బొల్లారం సహా 14 మండల్లాల్లోని 25 లక్షల మందికి తాగునీరు అందనుంది. మరోవైపు కోకాపేట లేఅవుట్ సమగ్ర అభివృద్ధిలో భాగంగా నియోపోలిస్ సెజ్‌కు తాగునీరు, మురుగునీటి వ్యవస్థ అభివృద్ధి కోసం రూ.298 కోట్లతో చేపట్టిన ప్రాజెక్టుకు సీఎం రేవంత్ శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనిద్వారా దాదాపు 13 లక్షల మందికి ప్రయోజనం చేకూరనుంది.

# నెల్లుట్ల రమాదేవికి కాళోజీ సాహిత్య పురస్కారం

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు):



కవి నెల్లుట్ల రమాదేవిని కాళోజీ పురస్కారం వరిచింది. అందెశ్రీ కమిటీ ఆమెను కాళోజీ సాహిత్య పురస్కారానికి ఎంపిక చేసింది. ప్రజాకవి, పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు పేరిట రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ ద్వారా ఏటా సాహితీ పురస్కారాన్ని ప్రదానం చేస్తున్నది. ఈ నెల 9 కాళోజీ జయంతి ఉత్సవాలు, తెలంగాణ భాషా దినోత్సవం సంబరాల్లో భాగంగా ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు. 2025వ సంవత్సరానికి కాళోజీ సాహిత్య పురస్కారం ఎంపిక కోసం తెలంగాణ గీత రచయిత అందెశ్రీ అధ్యక్షతన ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు.. రమాదేవికి అభినందనలు తెలిపారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో మంగళవారం సాయంత్రం 6 గంటలకు కాళోజీ జయంతి వేడుకలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో రమాదేవికి కాళోజీ సాహిత్య అవార్డు అందించనున్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన నెల్లుట్ల రామచందర్‌రావు, శకుంతలాదేవి దంపతుల సంతానం రమాదేవి. ఆమె స్టేషన్ ఘన్ పూర్‌లోనే పదో తరగతి చదివారు. హైదరాబాద్ నారాయణగూడలోని ఆర్‌బీవీఆర్‌ఆర్ విమెన్స్ కాలేజీలో ఇంటర్, డిగ్రీ పూర్తి చేశారు. వరంగల్ కేయూలో ఎంఏ (ఎకానమిక్స్) చదివారు. ఆంధ్రా బ్యాంకులో సీనియర్ బ్యాంక్ మేనేజర్ గా పనిచేసిన ఆమె ప్రస్తుతం బ్యాంకు ఉద్యోగులకు ట్రైనింగ్ ఇస్తున్నారు. ఏటా పాఠశాల విద్యార్థులకు క్విజ్ కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు అందజేస్తున్నారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ లో సభ్యురాలిగా, పలు సామాజిక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు.

నెల్లుట్ల రమాదేవి కలం పేరు కార్టూనిస్ట్. మనసు భాష (కవిత్వం), రమణీయం (కార్టూన్లు) మనసు మనసుకూ మధ్య (కథలు), చినుకులు (నానీలు), తల్లివేరు (కథలు), డి.కామేశ్వరి కథలపై మోనోగ్రాఫ్, అశ్రువర్షం (కవిత్వం) రామాయణం 1 (కాలమ్స్) పుస్తకాలను రచించారు. ఆమె రచనలకు ఎన్నో పురస్కారాలు దక్కాయి. సుశీలా నారాయణ రెడ్డి పురస్కారం (కవయిత్రి తొలి సంపుటికి), అపురూప అవార్డు, తెలంగాణ ప్రభుత్వ ఉత్తమ రచయిత్రి, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారం, జాతీయ సాహిత్య పరిషత్తు , సిద్దిపేట వారి ఐతా భారతి చంద్రయ్య సంప్రదాయ కథా సాహితీ పురస్కారం, గిడుగు రామమూర్తి పంతులు ఫౌండేషన్ అవార్డు, గుర్రం జాషువా ఫౌండేషన్ అవార్డు, వెంకటసుబ్బు స్మారక అవార్డు, పర్చా రంగారావు స్మారక అవార్డు, తిరుమల స్వరాజ్యలక్ష్మి సాహిత్య పురస్కారం, రాగతి పండరి స్మారక పురస్కారం, ప్రొఫెసర్ వాసిరెడ్డి భాస్కర్ రావు స్మారక పురస్కారం, ఎక్స్ రే పత్రిక ఉత్తమ కవితా పురస్కారం, డాక్టర్ రాణీ పులోమజాదేవి స్మారక గౌరవ పురస్కారం, డాక్టర్ సినారె సాహిత్య పురస్కారం, వరంగల్ వారి' సాహిత్య కళానిధి' పురస్కారం అందుకున్నారు. అలాగే కార్టూన్లు, కవిత్వం, కథలకు బహుమతులు కూడా పొందారు.

# కనువిందు చేసిన సంపూర్ణ చంద్ర గ్రహణం

(మొదటి పేజీ తరువాయి)


అంతకుముందు వేద పండితులు మూలవరుల అభిషేకం, ఇతర పూజలు నిర్వహించారు. రాజగోపురం వద్ద ఉన్న ప్రధాన ద్వారాన్ని సైతం మూసివేసి... ఆలయ ప్రాంగణంలోకి భక్తులను అనుమతించలేదు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని మధ్యాహ్నం 12.25 గంటలకు రాజభోగం నిర్వహించి మూసివేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారి ఆలయం తలుపులు 11.36 గంటలకే మూతపడ్డాయి. సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయానికి అర్చకులు, ఆలయాధికారులు ద్వారబంధనం చేశారు. వరంగల్ భద్రకాళి దేవాలయం, వేయి స్తంభాల గుడి, నిర్మల్ జిల్లా బాసర సరస్వతీ అమ్మవారి ఆలయం, జగిత్యాల జిల్లా ధర్మపురి క్షేత్రంలోని లక్ష్మీనరసింహస్వామి, మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయాలను కూడా ప్రత్యేక పూజల అనంతరం మూసివేశారు. సోమవారం ఉదయం నుంచి మళ్లీ భక్తులకు దర్శనం కల్పించనున్నారు.

సూర్యునికి చంద్రునికి మధ్యలో భూమి వచ్చినప్పుడు సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడుతుంది. భూగోళం ఆపగా మిగిలిన సూర్యకిరణాలు, దానిచుట్టూ ఉన్న వాతావరణం గుండా ప్రసరించి చంద్రుని చేరుతాయి. ఆ క్రమంలో సూర్యుడి నుంచి వెలువడే కాంతిపుంజం చెల్లాచెదురు అవుతుంది. సప్తవర్ణాలు కలిగిన సూర్యకిరణాల్లో నీలిరంగు ఫిల్టర్ అయిపోగా, ఎరుపు, నారింజ రంగు కిరణాలు మాత్రమే చందమామపై పడతాయి. అలా చంద్రుడు ఎరుపెక్కుతాడు. ఆ ఎర్రని చందమామనే కొన్ని దేశాల్లో ప్రజలు 'బ్లడ్ మూన్'గా పిలుస్తున్నారు.



# రిజర్వేషన్లకు చట్టబద్ధత తర్వాతే ఎన్నికలకు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు):



స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత సాధించిన తర్వాతే ఎన్నికలకు వెళతామని టీపీ సీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఆలస్యమైనా సరే రిజర్వేషన్లకు చట్టబద్ధత సాధిస్తామన్నారు. బీసీలకు అన్యాయం చేస్తున్న బీజేపీ బండారాన్ని బయటపెట్టి, రిజర్వేషన్లకు అడ్డుతగిలేవారి భరతం పట్టేందుకు ఈనెల 15న కామారెడ్డి లో రెండు లక్షల మందితో సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభకోసం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం సన్నాహక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మహేశ్‌గౌడ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డి వేదికగా చేసిన డిక్లరేషన్‌లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్న వాగ్దానం మేరకు తాము అధికారంలోకి రాగానే శాస్త్రీయ పద్ధతిలో కులగణన చేసి, బీసీల జనాభా లెక్కలు తేల్చామన్నారు. దీని ప్రకారం బీసీలు 56.33 శాతం మంది ఉన్నట్లు తేలిందని, అందుకు అనుగుణంగా స్థానిక సంస్థలతో పాటు విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో అసెంబ్లీలో బిల్లుకు ఆమోదం సాధించిందని పేర్కొన్నారు. అయితే ఆ బిల్లును గవర్నర్ కేంద్రానికి పంపితే అక్కడ చట్టం చేయడానికి సహకరించాల్సిన బండి సంజయ్, కిషన్‌రెడ్డి అడ్డు తగులుతున్నారన్నారు.

'కిషన్‌రెడ్డి, రాంచందర్‌రావులు బీసీలకు వ్యతిరేకంగా మాట్లాడితే అర్థం ఉంటుంది కానీ, బండి సంజయ్ మున్నూ రు కాపు.. అయినా దేశ్‌ముఖ్‌లా వ్యవహరిస్తున్నారు'అని మహేశ్‌గౌడ్ ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డి.. రెడ్డి అయినా బీసీల కోసం కష్టపడుతున్నారన్నారు. ధర్మపురి అర్వింద్ బీసీల గురించి మాట్లాడడం లేదని, ఈటల రాజేందర్ ముఖం చాటేశారని విమర్శించారు. బండికి పౌరుషం ఉంటే మోదీ, అమిత్‌షాలను ఒప్పించి రెండు బిల్లులు, ఒక ఆర్డినెన్స్‌కు చట్టబద్ధత ఇప్పించాలని డిమాండ్ చేశారు.

బండి సంజయ్, కిషన్‌రెడ్డిలు ఎన్నికల్లో దేవుడి పేరుతో ఓట్లడుక్కునే బిచ్చగాళ్లని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ, ఎంపీ సురేశ్‌షెట్కార్, ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, మదన్ మోహన్‌రావు, తోట లక్ష్మీకాంతరావు, భూపతిరెడ్డి, ఆది శ్రీని వాస్, వెడ్మ బొజ్జు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ..

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు):



తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటుకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. బీసీ యునైటెడ్ ఫ్రంట్ పేరుతో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కొత్త పార్టీని స్థాపించనున్నారని విశ్వసనీయ వర్గాల సమాచారం. రాజకీయాల్లో బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించడమే ఈ కొత్త పార్టీ యొక్క ప్రధాన లక్ష్యమని చెబుతున్నారు. ఇప్పటికే రాష్ట్ర జనాభాలో బీసీలు పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికీ, వారికి రాజకీయంగా సరైన ప్రాతినిధ్యం లభించడం లేదన్నది మల్లన్న వాదన. ఈ పార్టీ ద్వారా బీసీల హక్కుల కోసం పోరాడాలని ఆయన యోచిస్తున్నారు.

ఈ కొత్త పార్టీకి సంబంధించిన విధివిధానాలు, కార్యచరణను ఈ నెల 17న అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఆ రోజున పార్టీ జెండాను కూడా ఆవిష్కరిస్తారని సమాచారం. దీనిపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడనప్పటికీ, తీన్మార్ మల్లన్న గత కొంతకాలంగా బీసీల సమస్యలపై పోరాటం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన కొత్త పార్టీ పెడతారని ఊహాగానాలు వచ్చాయి. ఇప్పుడు ఈ వార్తలు వాస్తవ రూపం దాల్చుతున్నట్లు కనిపిస్తోంది.

కొత్త పార్టీ ఏర్పాటుతో రాష్ట్ర రాజకీయాల్లో ఎలాంటి మార్పులు వస్తాయోనన్న చర్చ జరుగుతోంది. బీసీల ఓట్లను ఆకర్షించేందుకు ఇప్పటికే ప్రధాన రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. ఇప్పుడు బీసీల కోసం ప్రత్యేకంగా ఒక పార్టీ వస్తే, అది భవిష్యత్ ఎన్నికలలో ఓటు శాతాన్ని ప్రభావితం చేయవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. తీన్మార్ మల్లన్నకు ఉన్న ప్రజాదరణ, ఆయన పోరాట పటిమ ఈ కొత్త పార్టీకి ఎంతవరకు ఉపకరిస్తుందో వేచి చూడాలి.

# ఫిరాయింపు ఆరోపణల నడుమ సీఎం రేవంత్ భరోసా

(మొదటి పేజీ తరువాయి)

సమావేశంలో తమ నియోజకవర్గాల అభివృద్ధి తమకు పాత కాంగ్రెస్ నేతలతో ఉన్న సమస్యల పరిష్కారం పైనే చర్చించామని ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ వర్గాలు బయటకు చెబుతున్నప్పటికీ.. రాజకీయ వర్గాల్లో మాత్రం మరో చర్చ జరుగుతోంది. సుప్రీంకోర్టులో కేసు, స్పీకర్ జారీ చేసిన నోటీసుల విషయంలో వ్యూహాన్ని ఖరారు చేసేందుకు, ఎలా ముందుకు వెళ్లాలి? ఏం చెప్పాలి అనేది నిర్ణయించేందుకే ఈ భేటీ జరిగిందని ఆ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, పీసీసీ అధ్యక్షుడు బి.మహేశ్‌కుమార్‌గౌడ్‌తో పాటు అదనపు అడ్వకేట్ జనరల్ రజనీకాంత్‌రెడ్డి కూడా పాల్గొనడం విశేషం. కాగా ఎమ్మెల్యేలు దానం నాగేందర్, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, మహీపాల్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, అరికపూడి గాంధీ, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ సంజయ్, తెల్లం వెంకటరావు, కాలె యాదయ్యలు పాల్గొన్నారు.



మరో ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరుకాలేదు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. ఈ భేటీలో ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసు, స్పీకర్ ఇచ్చిన నోటీసులపై చర్చ జరిగింది. దీంతో పాటు ఈ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు, స్థానిక కాంగ్రెస్ నేతలతో ఉన్న సమస్యలు తదితర అంశాలపై చర్చ జరిగింది. అయితే స్పీకర్ ఇచ్చిన నోటీసులకు ఎలా సమాధానం ఇవ్వాలన్న అంశంపై న్యాయ నిపుణులతో చర్చించిన అనంతరం.. తాము పార్టీ మారలేదని, బీఆర్‌ఎస్ లోనే ఉన్నామని, నియోజకవర్గ అభివృద్ధి నిమిత్తమే ముఖ్యమంత్రిని కలిసామనే రీతిలో సమాధానమివ్వాలనే నిర్ణయానికి ఎమ్మెల్యేలు వచ్చినట్టు తెలిసింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..అన్ని విషయాల్లో తాను అండగా ఉంటానని, పార్టీని, తనను నమ్మి వచ్చిన ఎమ్మెల్యేలను కాపాడుకునే విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ వెనకాడబోమని భరోసా ఇచ్చినట్టు తెలిసింది.

నియోజకవర్గాల్లో పెండింగ్‌లో ఉన్న పనులకు వీలున్నంత మేర నిధులు మంజూరు చేస్తామని, నియోజకవర్గాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని సూచించినట్టు సమాచారం. స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో పాటు పాత కాంగ్రెస్ నాయకత్వంతో సమన్వయంతో ముందుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా కోర్టు కేసుల విషయంలో కూడా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చినట్టు సమాచారం. సమావేశం అనంతరం ఓ ఎమ్మెల్యే 'సాక్షి'తో మాట్లాడుతూ.. అందరం కలిసి సీఎంతో సమావేశం అవుదామని గతంలోనే నిర్ణయించుకున్నామని చెప్పారు. ఆ మేరకే ఆయన్ను కలిశామని, అనేక అంశాలపై చర్చించామని, సీఎం కూడా తమకు భరోసా ఇచ్చారని తెలిపారు. నియోజకవర్గాల అభివృద్ధి ధ్యేయంగా ముందుకెళ్దామని నిర్ణయించుకున్నామని వెల్లడించారు.

# వరంగల్‌లో కుండపోత

(మొదటి పేజీ తరువాయి)

సమాచారం అందుకున్న మిల్స్ కాలనీ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, స్థానికుల సహాయంతో బస్సుల్లో ఉన్న ప్రయాణికులను బయటకు తీసుకువచ్చారు. ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఇంతేజార్ గంజ్ సీఐ షుకూర్ పోలీస్ సిబ్బందితో నీటిలో చిక్కుకున్న ఆర్టీసీ బస్సులను యంత్రాల సహాయంతో బయటకు తీసుకువచ్చారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా, రైల్వే అండర్‌బ్రిడ్జి కింద రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వాహనాలను మళ్లించారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.



# అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థులతో మంత్రి తుమ్మల!

## పరిశోధన, కెరీర్ అవకాశాలపై దిశానిర్దేశం

**అశ్వరావుపేట, సెప్టెంబర్ 07 (తెలంగాణ ముచ్చట్లు):** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఈరోజు సాయంత్రం స్వగ్రామం సమీపంలోని వ్యవసాయ క్షేత్రంలో కలిశారు. విద్యార్థులతో మంత్రి ఆత్మీయంగా మాట్లాడి, వ్యవసాయ భవిష్యత్తు దిశపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.



చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు వ్యవసాయ రంగంలో పరిశోధన అవకాశాలు, ఆధునిక సాంకేతిక పద్ధతులు, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి అధిక దిగుబడులు సాధించే మార్గాలపై ప్రశ్నలు అడిగారు. మంత్రి తుమ్మల స్వయంగా అమలు చేస్తున్న విధానాలను వివరిస్తూ, విద్యార్థులు ఈ జ్ఞానాన్ని తమ ప్రాజెక్టులు, పరిశోధనల్లో వినియోగించుకోవాలని సూచించారు.

మంత్రి మాట్లాడుతూ, “వ్యవసాయ రంగం నిరంతరం మార్పులో ఉంది. మీరు నేర్చుకున్న శాస్త్రీయ జ్ఞానాన్ని రైతులకు చేరవేయడం మాత్రమే కాకుండా, కొత్త ఆవిష్కరణలకు దారి తీసే పరిశోధనల వైపు అడుగులు వేయాలి. భవిష్యత్తులో వ్యవసాయ శాస్త్రజ్ఞులు, విధాన నిర్ణేతలు, పరిశోధకులుగా ఎదగడానికి ఇవి బలమైన పునాది అవుతాయి” అని ప్రేరేపించారు.

కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కళాశాల డీన్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.



# నిఘా వైఫల్యంతో డ్రగ్స్ మాఫియా బలపడింది కఠిన చర్యలు తీసుకోవాలి సిపిఎం

**చర్లపల్లి, సెప్టెంబర్ 7(తెలంగాణ ముచ్చట్లు):**

రాష్ట్ర నిఘా వర్గాల వైఫల్యం కారణంగా డ్రగ్స్ మాఫియా బలపడిందని, దీనిని అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని సిపిఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి. సత్యం డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా డ్రగ్స్ సరఫరా చేస్తున్న భారీ నెట్‌వర్క్ మూలాలు చర్లపల్లిలోని ఓ పరిశ్రమలో ఉన్నట్లు మహారాష్ట్ర పోలీసుల దాడిలో బయటపడింది. మెఫెడ్రిన్ మత్తు పదార్థాన్ని తయారు చేస్తున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేయగా, పరిశ్రమలో 5.96 కిలోల మెఫెడ్రిన్, 35,500 లీటర్ల రసాయనాలు, 950 కిలోల ముడిసరకును స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటన వెలుగులోకి రావడంతో ఆదివారం చర్లపల్లి పారిశ్రామిక వాడలోని పరిశ్రమ ముందు సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి పి. సత్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “మహారాష్ట్ర పోలీసులు అరెస్టు చేసిన యువతి ద్వారా చర్లపల్లిలో డ్రగ్స్ తయారీ జరుగుతున్నట్లు తెలిసింది. ఇది తీవ్ర ఆందోళన కలిగించే విషయం. పరిశ్రమల తనిఖీలు సక్రమంగా జరగకపోవడం వల్ల ఇలాంటి ప్రమాదకరమైన డ్రగ్స్ తయారీ జరుగుతోంది. రాష్ట్ర నిఘా వర్గాల లోపాన్ని ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించాలి,” అని పేర్కొన్నారు. అలాగే, “రేవ్ పార్టీలు, డ్రగ్స్ పంపిణీపై ఉక్కుపాదం మోపాలని ఇప్పటికే ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం, డ్రగ్స్ ఉత్పత్తిని అరికట్టేందుకు మరింత కఠిన చర్యలు తీసుకోవాలి. మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గంలోనే ఇలాంటి ఘటన వెలుగులోకి రావడం బాధాకరం. ప్రైవేటు వెంచర్లు, రెసిడెన్షియల్ ప్రాంతాల్లోని పరిశ్రమలపై నిరంతర తనిఖీలు నిర్వహించాలి. కెమికల్, ఫార్మా మరియు ఇతర డ్రగ్స్ సంబంధిత పరిశ్రమలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం,” అని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కోమటి రవి మాట్లాడుతూ, “యువత భవిష్యత్‌ను నాశనం చేస్తున్న డ్రగ్స్ మాఫియాపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి,” అని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి. శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యులు గుంటి లక్ష్మణ్, సీనియర్ నాయకులు సిహెచ్ వరప్రసాద్, జగ్గరాజు, జి. వెంకటేశ్వరరావు, ఎం. శ్రీనివాసరావు, గణేష్, శరత్, విజయ్ కుమార్, 3డి ఫోమ్ కట్ పరిశ్రమ ప్రధాన కార్యదర్శి ఆదాం కృష్ణారెడ్డి, కంపెనీ కార్మికులు, ఈసీ నగర్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వినాయకుని 101 కేజీ లడ్డూ రూ.1,66,001 కు కైవసం మర్రి సాయి ప్రసాద్ రెడ్డి

## ఈస్ట్ గాంధీనగర్‌లో ఘనంగా వినాయక నవరాత్రులు ఉత్సవాలు

**నాగారం, సెప్టెంబర్ 7(తెలంగాణ ముచ్చట్లు):**

మేడ్చల్ నియోజకవర్గం నాగారం మున్సిపాలిటీలో ఈస్ట్ గాంధీనగర్‌లోని రోడ్ నెంబర్ 9 పరిధిలో త్రిశూల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి నవరాత్రులు ఎంతో వైభవంగా, భక్తిశ్రద్ధలతో, సమాజ భాగస్వామ్యంతో ముగిశాయి. చిన్న పిల్లలతో ప్రారంభమైన ఈ వేడుకలు ఇప్పుడు అదే పిల్లలు యువకులుగా మారి, ప్రతి సంవత్సరం ప్రత్యేక కార్యక్రమాలతో ప్రాంత వాసులను ఆకర్షిస్తున్నాయి. ఈసారి ఇది 19వ వార్షికోత్సవంగా జరగడం అందరిని ఆనందపరిచింది.గణేశుడి విగ్రహానికి ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, భక్తులకు అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లల కోసం ప్రత్యేక ఆటల పోటీలు, భక్తులకు హారతి, భజనలు వంటి కార్యక్రమాలు కూడా జరిగాయి. ఉత్సవాల ముగింపుగా, స్వామివారి ప్రసాదంగా అందించిన 101 కిలోల లడ్డూను వేలం వేయగా, రికార్డు స్థాయిలో రూ.1,66,001/ కు మర్రి సాయి ప్రసాద్ రెడ్డి కైవసం చేసుకున్నారు. మర్రి సాయి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వినాయకుడి కృప వల్లనే ఈ లడ్డూ ప్రసాదాన్ని పొందగలిగాను. స్వామివారి ఆశీస్సులతో కాలనీ వాసులందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు .ఈ కార్యక్రమానికి స్థానిక మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ వార్డు సభ్యులు గౌరక్క సత్యం సాగర్, త్రిశూల్ యూత్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు ,కాలనీ వాసులు హాజరయ్యారు. వారు కలిసి గణేష్ ఉత్సవాన్ని విజయవంతంగా ముగించారు.19 ఏళ్లుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయ కార్యక్రమం ద్వారా సమాజంలో ఐక్యత పెరిగిందని, ప్రతి సంవత్సరం ఇదే ఉత్సాహంతో నిర్వహించాలని అందరూ అభిప్రాయపడ్డారు. గణేశుడి అనుగ్రహంతో ప్రాంత ప్రజలకు శ్రేయస్సు, శాంతి, సౌభాగ్యం కలగాలని ప్రార్థనలు చేశారు.

# కాప్రా సర్కిల్ లో వినాయక నిమజ్జనంలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

**కాప్రా, సెప్టెంబర్ 7(తెలంగాణ ముచ్చట్లు):**

గణేష్ నవరాత్రుల సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని ఏ ఎస్ రావు నగర్, కాప్రా డివిజన్‌లలో నిర్వహించిన వినాయక నిమజ్జన కార్యక్రమాల్లో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. కమలా నగర్, జమ్మిగడ్డ కొత్త శ్రీనివాస్ నగర్, కాప్రా సాయి బాబా నగర్, నాయక్ నగర్ బంజారా కాలనీ, హై టెన్షన్ లైన్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి, ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, “విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాను” అని తెలిపారు.ఏ ఎస్ రావు నగర్ డివిజన్‌లో కమలా నగర్ శ్రీసాయి ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు శరత్, రవి, అరవింద్, సాయి, సూరి, శివ, వినయ్,



ప్రమోద్, వేణు ఏర్పాటు చేసిన మండపాన్ని, జమ్మిగడ్డ సాకేత్ దగ్గర భాష్యం స్కూల్ త్రిశూల్ యూత్ అసోసియేషన్ సభ్యులతో కలిసి సందర్శించారు.కాప్రా సాయి బాబా నగర్‌లో సిద్ధివినాయక్ యువజన సంఘం సభ్యులు పాండు ముధిరాజ్, శివ గౌడ్, విజయ్ ముధిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. నాయక్ నగర్ బంజారా కాలనీ మహాఖల్ యువజన సంఘం సభ్యులు చరణ్ నాయక్, వెంకటేష్ నాయక్, ఓంకార్, రాజు, శేఖర్, చింతో, సుమన్, రాహుల్ తదితరులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.అదేవిధంగా, సెయింట్ లంబాడి సంఘం సభ్యులు పార్వతి నాయక్, బద్రి, తులసి, మణిబాయి, చందర్ నాయక్, పాండు నాయక్, అంబు, లక్ష్మి, హున్నా, స్వరూప, బుజ్జి, పద్మ, సఖు, రాజు, క్రాంతి, జేతురామ్, శేఖర్, అంషు తదితరులతో కలిసి ఉత్సవాల్లో పాల్గొన్నారు. కాప్రా సాయి బాబా ప్రాంతంలోని యూత్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎస్. జగదీష్, కె. మధు, నాని, సంతోషం, వినోద్, హరి, సాయి, శ్రవణ్, నవీన్, శ్రీకాంత్, శివ, జైపోయి, రషీద్, సుమంత్, మహేష్, కళ్యాణ్, మనోజ్, యోగి, నాగేంద్ర తదితరులతో కలిసి కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు.హై టెన్షన్ లైన్ ప్రాంతంలోని లియో యూత్ అసోసియేషన్ సభ్యులు మనోజ్, పవన్, వేణు, అశోక్, రాజు, చంద్రశేఖర్, రఘు, షఫీ, నరేష్, సందీప్, ఉజ్వల్, శ్రీకాంత్, హేమంత్, శశి, నీరజ్ తదితరులతో కలిసి నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో కొత్త అంజిరెడ్డి, కాశెట్టి ప్రసాద్, నాగ శేషు, మేడ్చల్-మల్కాజిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, అల్లూరయ్య, కాసుల సతీష్ గౌడ్, పెద్ది నాగరాజ్, పెద్ది శ్రీను, భూపాల్ రెడ్డి, అజీజ్, లింగం, మల్లా రెడ్డి, కోబారి నాగరాజ్, సంతోష్‌చారి, శ్రీధర్ రెడ్డి, శ్రీహరి, సత్యనారాయణ, బాల్, రాకేష్, హరి, ప్రదీప్, అహ్మద్, రియాజ్, శ్రీకాంత్, రామ్ చందర్ పాల్గొన్నారు.

# నవభారత్ యూత్ గణనాథుడి లడ్డు 42,000 కు కైవసం కుంటోళ్ల చిట్టిబాబు

**కీసర, సెప్టెంబర్ 7(తెలంగాణ ముచ్చట్లు):**

మేడ్చల్ నియోజకవర్గం కీసర గ్రామంలోని ఎస్సీ కాలనీలోని నవభారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాథుడి శోభయాత్ర ఆదివారం ఎంతో వైభవంగా జరిగింది. స్థానిక యువకులు, పెద్దలు, మహిళలు పాల్గొన్న ఈ కార్యక్రమం గ్రామంలో భక్తి వాతావరణాన్ని తీసుకొచ్చింది. ఉదయం ప్రత్యేక పూజల అనంతరం శోభయాత్రను ఎస్సీ కాలనీ ప్రధాన వీధుల్లో ప్రారంభించి, సాంస్కృతిక కార్యక్రమాలు, బ్యాండ్ మేళాలు, డ్యాన్స్‌లతో కదిలించారు. శోభయాత్రలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది గణనాథుడి లడ్డుకు నిర్వహించిన వేలంపాటు. దీనిని ఎంతో ఆసక్తిగా వీక్షించిన గ్రామస్థులు, యువకులు పాల్గొని ఉత్సాహంగా వేలం పాటలో పాల్గొన్నారు. చివరికి రూ.42,000 కు కుంటోళ్ల చిట్టిబాబు లడ్డును కైవాసం చేసుకున్నారు. లడ్డు దక్కించుకున్న ఆయనను సంఘం సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం జరిగిన నిమజ్జన కార్యక్రమానికి గ్రామ ప్రజలు, అతిధులు పెద్ద సంఖ్యలో హాజరై పాల్గొన్నారు. శోభయాత్ర ముగింపు సందర్భంగా భక్తులు ప్రసాదాన్ని స్వీకరించి, సామూహికంగా కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.

నవభారత్ యూత్ అసోసియేషన్ సభ్యులు, గ్రామ యువకులు కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామస్థుల మధ్య ఐక్యతను పెంచుతూ, గణేశ్ నవరాత్రి ఉత్సవాలను మరింత శోభాయమానంగా జరుపుకునేలా చేసింది. భవిష్యత్తులో కూడా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించేందుకు గ్రామస్థులు ముందడుగు వేస్తున్నారు.



# ఎస్ కెఎం నదస్సును జయప్రదం చేయండి: ఏఐకెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి



**ఖమ్మం బ్యూరో, సెప్టెంబర్ 7, తెలంగాణ ముచ్చట్లు;**

కిసాన్ మోర్చా (ఎస్ కె ఎం) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 10న జరిగే రైతు అవగాహన సదస్సు ను జయప్రదం చేయాలనీ ఎఐకెఎస్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎన్ కేఎం జిల్లా కన్వినర్ కొండపర్తి గోవిందరావు పిలుపునిచ్చారు. ఆదివారం చింతకాని మండలం ప్రొద్దుటూరు లో జరిగిన రైతు సంఘం సమావేశంలో కొండపర్తి గోవిందరావు మాట్లాడుతూ పత్తి దిగుమతి సుంకం 11శాతం కొనసాగించాలని, పత్తికి మద్దతు ధర రూ.10,075/ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం ఇవ్వాలని, మార్కెఫెడ్ ద్వారా పెసలు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు యూరియా సరఫరా పెంచాలని డిమాండ్ చేశారు. ఈ నెల 10న ఖమ్మం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగే అవగాహన సదస్సులో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పావులూరి మల్లికార్జున్ రావు, సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, ఏఐకెఎస్ మండల కార్యదర్శి పదిమల వెంకట నర్సయ్య , రైతులు ఏపూరి నర్సయ్య ,కొల్లి చిన్న వెంకటి, గోపాల్ ,కోటయ్య, కిట్టయ్య తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: పొట్లపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



## భజరంగ్ లడ్డు వేలంలో సంచలనం లక్షా 8వేలకు లడ్డును దక్కించుకున్న భక్తులు

**నాచారంలో ఉత్సాహంగా నిమజ్జనం కార్యక్రమం**

**నాచారం, సెప్టెంబర్ 7 (తెలంగాణ ముచ్చట్లు):** ఉప్పల్ నియోజకవర్గం నాచారం రాఘవేంద్ర నగర్‌లో భజరంగ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. ముఖ్యంగా శనివారం రాత్రి జరిగిన నిమజ్జనం కార్యక్రమం సమయంలో లడ్డు ప్రసాదానికి వేలం పాట నిర్వహించగా, ఎన్నడూ లేనంతగా లక్షా ఎనిమిది వేల రూపాయలకు లడ్డు పలికింది.ఈ వేలం పాటకు కాలనీకి చెందిన పలువురు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముందుగా పలువురు పోటీ పడుతూ వేలాన్ని ఉధృతంగా కొనసాగించగా, చివరకు రాజు మరియు అతని స్నేహితుడు సైదులు కలిసి లక్షా ఎనిమిది వేల రూపాయలకు లడ్డు పొందారు. వేలం ముగిసిన తర్వాత లక్కీ డ్రా ద్వారా రాఘవేంద్ర నగర్‌కు చెందిన ప్రశాంత్‌కు లడ్డు ప్రసాదం అందించారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ, "స్వామి వారి లడ్డు లభించడం మా భాగ్యంగా భావిస్తున్నాం. ఇది భక్తి పరమైన ఒక అపూర్వ అవకాశం" అని అన్నారు. సైదులు కూడా ఇదే మాటను పునరుద్ఘాటిస్తూ, "ఇలాంటి కార్యక్రమాలు భక్తిని పెంచడంతో పాటు సామాజికంగా మనందరినీ కలిపే వేదికగా ఉంటాయి" అని తెలిపారు. ప్రశాంత్ కూడా లడ్డు ప్రసాదాన్ని అందుకున్న తర్వాత ఆనందంగా స్పందిస్తూ, "స్వామివారి కృప వల్ల లడ్డు లభించింది. ఇది నాకు ఎంతో పవిత్రమైన క్షణం" అని చెప్పారు. భజరంగ్ ఫ్రెండ్స్ సభ్యులు వేలం పాటను సాఫీగా, సవ్యంగా నిర్వహించడంపై ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. నిమజ్జనం కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరై పూజా కార్యక్రమాలను విజయవంతంగా జరిపారు .ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు అందరికీ లభించాలని, ఇటువంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం మరింత వైభవంగా జరగాలని స్థానికులు ఆకాంక్షించారు.





## వైభవంగా సాగిన శివసాయినగర్ గణేష్ శోభాయాత్ర!

**లడ్డు వేలంపాటలో భక్తుల ఉత్సాహం**

**సత్తుపల్లి, సెప్టెంబర్ 07 (తెలంగాణ ముచ్చట్లు):**

సత్తుపల్లి కాకర్లపల్లి రోడ్ శివసాయినగర్‌లో గణనాథుని శోభాయాత్ర భక్తిశ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. శివసాయినగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలంతా, యువత, దాతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శోభాయాత్రలో చిన్నా పెద్దా అందరూ నృత్యాలు,పాటలతో అలరించగా, గణనాథుడు ప్రతి ఇంటికి విహరిస్తూ దర్శనమివ్వడంతో భక్తులు ఆనందభరితంగా గడిపారు. ఈ సందర్భంగా జరిగిన లడ్డు వేలంపాట భక్తులందరినీ ఆకట్టుకుంది. మట్టెల వరలక్ష్మి సమర్పించిన 11 కిలోల లడ్డు ప్రసాదాన్ని మరీదు రాము, గోపి, సందీప్‌లు కలసి 27 వేల రూపాయలకు గెలుచుకున్నారు. బన్నీ కుటుంబం సమర్పించిన 3 కిలోల లడ్డు ప్రసాదాన్ని దారా లక్ష్మణ్ (కాపాలి సెల్ పాయింట్) 9500 రూపాయలకు గెలుచుకున్నారు. అదే సమయంలో హుండీ వేలాన్ని కూడా ఆయన 8500 రూపాయలకు పొందారు. కోటగిరి సాయిపవన్ కుటుంబం సమర్పించిన 2 కిలోల లడ్డును తాండ్ర ప్రవీణ్-సింధు దంపతులు 9500 రూపాయలకు గెలుచుకున్నారు. తాండ్ర సింధు కుటుంబం సమర్పించిన 1 కిలోల లడ్డును బిందు కుటుంబం 6600 రూపాయలకు పొందింది. వేలంపాట అనంతరం గణనాథుని శోభాయాత్ర శివసాయినగర్ వీధులన్నింటిలోనూ సందడి చేస్తూ సాగింది. నృత్యాలు, పాటలతో ఊరంతా ఉత్సవ వాతావరణం నెలకొంది. అనంతరం తామర చెరువులో విఘ్నేశుడిని గంగమ్మ ఒడికి నిమజ్జనం చేయడంతో గణేష్ ఉత్సవాలు ఘనంగా ముగిశాయి.





## జీఎస్టీ తగ్గింపుతో పేద, మధ్యతరగతికి భారీ ఉపశమనం మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి**

**నాగారం, సెప్టెంబర్ 7(తెలంగాణ ముచ్చట్లు):** నాగారం మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు కొండబోయిన నాగరాజ్ యాదవ్ అధ్యక్షతన, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ స్లాబ్‌లను తగ్గించడం, మెడికల్ మరియు లైఫ్ ఇన్స్యూరెన్స్‌లపై జీఎస్టీ పూర్తిగా ఎత్తివేయడం పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు భారీ లాభం చేకూర్చిన సందర్భంగా మోడీ చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ "ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సుపరిపాలనలో తీసుకున్న నిర్ణయాలు నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించి సామాన్య ప్రజలకు ఉపశమనం కలిగించాయి. మెడికల్, లైఫ్ ఇన్స్యూరెన్స్‌లపై జీఎస్టీ ఎత్తివేయడం వల్ల మరింత ప్రయోజనం అందుతోంది. మోడీ ఎల్లప్పుడూ పేదలు, మధ్యతరగతి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పథకాలు అమలు చేస్తున్నారు. 'సబ్కా సాథ్ - సబ్కా వికాస్ - సబ్కా విశ్వాస్' అనే సిద్ధాంతంతో భారత్‌ను అభివృద్ధి మార్గంలో నడిపిస్తున్నారు" అని అన్నారు.ముఖ్య వక్తగా పాల్గొన్న జిల్లా కార్యదర్శి గణపురం శ్యామ్ సుందర్ శర్మ మాట్లాడుతూ "జీఎస్టీ స్లాబ్ తగ్గింపు నేరుగా పేద ప్రజలకు లాభం చేకూరుస్తోంది. కాంగ్రెస్ పాలనలో ప్రపంచ జిడిపిలో 15వ స్థానంలో ఉన్న భారత్, మోడీ నాయకత్వంలో మూడో స్థానానికి చేరుకుంది. దేశ పురోగతికి ఇది నిదర్శనం. ప్రజల శ్రేయస్సుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు, జీఎస్టీ తగ్గింపు వంటి ఆర్థిక నిర్ణయాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు రామారం మహేందర్ గౌడ్, మామిడి జంగారెడ్డి, రవీందర్ రెడ్డి, జూపల్లి నరేష్, పోతంశెట్టి వెంకటేశ్వరరావు, వల్లాల శ్రీనివాస్ గౌడ్, కర్ర వెంకటేశ్వర్, ఎలసాని నాగరాజు యాదవ్, సురేందర్ రెడ్డి, భువనేశ్వరి, మాధవరావు, కుసుమాల మల్లేష్, జ్యోతి పాండే, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, బీఎస్ఎన్ఎల్ రమేష్, వినయ్ రెడ్డి, నాగమల్లేశ్వరరావు, వెంకట చారి, ధర్మేందర్, కుమార్ చారి తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరా ప్రియదర్శిని వికర్ సెక్షన్ కాలనీ సమస్యలు పరిష్కరిస్తా ముప్పు శ్రీనివాస్ రెడ్డి

**నాగారం, సెప్టెంబర్ 7 (తెలంగాణ ముచ్చట్లు):** నాగారం మున్సిపాలిటీ 14వ వార్డు పరిధిలోని ఇందిరా ప్రియదర్శిని వికర్ సెక్షన్ కాలనీని ఆదివారం నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. కాలనీ వాసులతో సమావేశమై వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కాలనీ ప్రజలు సీసీ రోడ్లు వేయాలని, రాత్రి సమయంలో విద్యుత్ స్థంబాలకు లైట్లు లేక ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. లైట్లు ఏర్పాటు చేయాలని, అలాగే అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ లోపాలను వెంటనే సరిచేయాలని ఆయన దృష్టికి తీసుకువచ్చారు.

అలాగే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ముప్పు శ్రీనివాస్ రెడ్డి, అధికారులతో చర్చించి కాలనీ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో ఇందిరా ప్రియదర్శిని కాలనీ వ్యవస్థాపక అధ్యక్షులు మోహన్ రెడ్డి, సంజీవయ్య గౌడ్, శ్రీరాములు శ్రీనివాస్, సంగీత, అలాగే కాలనీ వాసులు పాల్గొన్నారు.





## రైతులకు ఉపాధి – న్యాయధరలు కల్పించాలి!

**కల్లూరుగూడెం పామాయిల్ ఫ్యాక్టరీ పనులు పరిశీలించిన కాంగ్రెస్ నేత డాక్టర్ మట్టా దయానంద్**

**సత్తుపల్లి, సెప్టెంబర్ 07 (తెలంగాణ ముచ్చట్లు):** వేంసూరు మండలం కల్లూరుగూడెం గ్రామంలో నిర్మాణంలో కొనసాగుతున్న నూతన పామాయిల్ ఫ్యాక్టరీ పనులను రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ ఆదివారం పరిశీలించారు. ఫ్యాక్టరీ కాంట్రాక్టర్, ఇంజనీర్, సంబంధిత అధికారులతో సమావేశమై నిర్మాణం పురోగతి గురించి వివరాలు సేకరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫ్యాక్టరీ పూర్తయ్యే దశలో స్థానిక ప్రజలకు ప్రతిరోజూ ఉపాధి కల్పించాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అలాగే పామాయిల్ పంట సాగు చేసే రైతులకు సరైన న్యాయధరలు, సమయానికి చెల్లింపులు అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రైతుల కష్టానికి తగిన గౌరవం రావాలని, కాంగ్రెస్ పార్టీ రైతుల వెన్నంటే నిలుస్తుందని దయానంద్ హామీ ఇచ్చారు. పామాయిల్ రైతులకు స్థిరమైన ఆదాయం, గ్రామీణ కార్మికులకు ఉపాధి కల్పించడంలో ఈ ఫ్యాక్టరీ నిర్మాణం మైలురాయిగా నిలుస్తుందని కాంగ్రెస్ నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ పరిశీలన కార్యక్రమంలో వేంసూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఇమ్మనేని ప్రసాద్ రావు, వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు పాల్గొన్నారు.

## డ్యాన్స్ చేస్తూ కానిస్టేబుల్ డేవిడ్ గుండెపోటుతో మృతి

**మల్కాజ్గిరి, సెప్టెంబర్ 7 (తెలంగాణ ముచ్చట్లు):**




వినాయక నిమర్జన వేడుకల సందర్భంగా డ్యాన్స్ చేస్తూ గుండెపోటుతో మృతి చెందిన పోలీస్ కానిస్టేబుల్ ఘటన స్థానికంగా శోకాన్ని నింపింది. డేవిడ్ (31) ఘట్కేసర్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఆయన స్వస్థలం విష్ణుపురి కాలనీ గా పోలీసులు పేర్కొన్నారు.నిన్న వినాయక నిమర్జనానికి ఏర్పాటైన ఊరేగింపులో భాగంగా డేవిడ్ ఇతర పోలీస్ సిబ్బంది, స్థానికులతో కలిసి డ్యాన్స్ చేస్తుండగా అకస్మాత్తుగా కుప్పకూలిపోయాడు. వెంటనే సహచరులు, స్థానికులు ఆసుపత్రికి తరలించినప్పటికీ వైద్యులు ఆయనను పరీక్షించి మృతి చెందినట్లు తెలిపారు. ప్రాథమికంగా గుండెపోటే కారణంగా భావిస్తున్నారు.డేవిడ్ కుటుంబానికి సమాచారం అందించగా వారు తీవ్ర దిగ్భ్రాంతిలో ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి, శరీరంపై పరీక్షలు నిర్వహిస్తున్నారు. వేడుకల సమయంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న ప్రజలు ఈ ఘటనతో స్తంభించారు. స్థానిక ప్రజలు, సహోద్యోగులు, నాయకులు ఆయన కుటుంబానికి అండగా ఉంటామని, పోలీస్ శాఖ తరపున కూడా అన్ని సహాయాలు అందిస్తామని తెలిపారు. ఉత్సాహంగా జరిగిన నిమర్జన వేడుకలో జరిగిన ఈ విషాదం వేడుకలను దిగ్భ్రాంతితో ముగించింది. అధికారులు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా వైద్య సౌకర్యాలను, అప్రమత్తతను పెంచాలని నిర్ణయించినట్లు సమాచారం.

## శ్రీ సాయి కృష్ణ కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులకు మాజీ చైర్మన్ సత్కారం

**నాగారం, సెప్టెంబర్ 7(తెలంగాణ ముచ్చట్లు):**

మేడ్చల్ నియోజకవర్గం కీసర మండలం నాగారం మున్సిపాలిటీలోని సర్వే నంబర్ 93లో శ్రీ సాయి కృష్ణ కాలనీ అసోసియేషన్ కొత్తగా కార్యవర్గం ఏర్పాటు చేయబడింది. కొత్త కార్యవర్గంలో రవి నాయక్‌ను ప్రెసిడెంట్‌గా, గణేష్ రెడ్డిను జనరల్ సెక్రటరీగా నియమించారు. అలాగే ఇతర సభ్యులుగా అనేక విశిష్టమైన వ్యక్తులు సభ్యత్వం పొందారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు నాగారం మాజీ చైర్మన్ చంద్ర రెడ్డి



మరియు మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్‌ను మర్యాదపూర్వకం గా కలిశారు. వారికి శాలువాతో సత్కారం చేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక పౌరులు, కాలనీ నివాసితులు కూడా పాల్గొని వేడుకను ఘనంగా ఉత్సవాల మాదిరిగా నిర్వహించారు.అసోసియేషన్ సభ్యులు కొత్త కార్యవర్గం ద్వారా కాలనీ అభివృద్ధి, పరిశుభ్రత, సభ్యుల సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయాలని, అలాగే సమకాలీన సమస్యలకు పరిష్కారం చూపాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కొత్త ఏర్పాటు కాలనీ అంతటా సమైక్యత మరియు సానుకూల మార్పులకోసం పునాది వేస్తుందని కార్యవర్గ సభ్యులు తెలిపారు.



# కార్పొరేట్ శక్తుల మోజులో మోడీ

## కొండపర్తి గోవిందరావు

**ఖమ్మం బ్యూరో, సెప్టెంబర్ 7, తెలంగాణ ముచ్చట్లు:**

కార్పొరేట్ శక్తుల మోజులో వ్యవసాయ రంగాన్ని దివాలా తీన్చేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి కొండపర్తి గోవిందరావు ఆరో పించారు ఆదివారం ఖమ్మం స్థానిక గిరి ప్రసాద్ భవన్ లో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ అధ్యక్షతన జరిగిన జిల్లా రైతు సంఘం సమావేశం లో వారు పాల్గొని ప్రసంగించారు దిగు మతులు 11% సం కాన్ని రద్దు చేయటం భారతదేశ వ్యవసాయ రంగం లో ఉన్న రైతులను ఆర్థికంగా నష్టపోయే పరిస్థితిని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం వ్యవహరి స్తుందని వారు విమర్శించారు పంటలకు చట్టబద్ధమైన మద్దతు ధర కోసం వ్యవ సాయ రంగాన్ని కాపాడేందుకు దేశవ్యా ప్తంగా ఎస్కేయం ఆధ్వర్యంలోరైతాంగం ఉద్యమాలకు సిద్ధమవుతున్నారని వారు పేర్కొన్నారు కేంద్ర ప్రభుత్వ రైతు వ్య తిరేక విధానాలపై ఈనెల 10వ తేదీన ఉదయం 10 గంటలకు రావ నరసయ్య విజ్ఞాన కేంద్రం ఖమ్మంలో ఎస్ కె ఎం ఆధ్వర్యంలో జిల్లా రైతుల సదస్సును నిర్వహిస్తున్నట్టు వారి పేర్కొన్నారు ఈ సదస్సు కు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నుండి రాష్ట్ర అధ్యక్షుడు భాగం హేమంతరావు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ పద్మ లు హాజరవుతున్నారని వారు తెలిపారు ఈ సమావేశంలో రైతు సంఘం. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెడికంటి వెంకటరె డ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూచిపూడి రవి జిల్లా రైతు సంఘం గౌరవ అధ్యక్షులు ఏపూరి రవీంద్రబాబు జిల్లా రైతు సంఘం కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు పావులూరి మల్లికార్జున్ రావు పి వెంకట నరసయ్య పుచ్చకాయల సుధాకర్ మార్గం శ్రీనివాసరావు దొబ్బల మహేష్ తదితరులు పాల్గొన్నారు

# కలుపుమందు తాగి వృద్ధుడి ఆత్మహత్య!

**సత్తుపల్లి, సెప్టెంబర్ 07(తెలంగాణ ముచ్చట్లు):**

సిద్ధారం గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. స్థానికుడు మొరంపూడి మాధవరావు (68) అనారోగ్యంతో తీవ్ర మనస్తాపానికి గురై కలుపుమందు తాగి మృతి చెందాడు.



మాధవరావు గ్రామంలో చిన్న బడ్డీ వ్యాపారం చేస్తూ భార్య సరోజినితో జీ వించేవాడు. కొంతకాలంగా ఆరోగ్యం క్షీణించడంతో హైదరాబాద్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించు కున్నాడు. వైద్యులు నరాల బలహీనతగా నిర్ధారించడంతో మందులు వాడుతు న్నాడు. అయినా ఆరోగ్యం కుదుటపడక మానసిక ఆందోళనకు గురయ్యాడు.

ఈ క్రమంలో నిన్న ఉదయం సెప్టెం బర్ 6వ తేదీ ఉదయం 6 గంటల సమయంలో తన ఇంటి వద్ద కలుపుమం దు తాగాడు. వాంతులు చేసుకుంటూ ఉండగా గమనించిన భార్య సరోజిని పొరుగువారికి తెలియజేసి అతన్ని సత్తు పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించింది. అయితే చికిత్స పొందుతూ ఈ రోజు (సె ప్టెంబర్ 7) ఉదయం మృతి చెందాడు. మృతుడి కూతురు సత్యవాణి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సత్తుపల్లి పోలీస్‌స్టే షన్ ఎఎస్ఐ ప్రతాప్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జపాన్ ప్రధాని ఇషిబా రాజీనామా



జపాన్ ప్రధాని షిగెరు ఇషిబా తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీలో అంతర్గత విభేదాలకు స్వస్తి పలకా లనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా జులైలో జరిగిన పా ర్లమెంటరీ ఎన్నికల్లో పార్టీ పరాజయానికి బాధ్యత వహించాలంటూ సొంత పార్టీ నేతల నుంచి ఒత్తిడి పెరిగిన నేపథ్యంలో ఇషిబా నుంచి ఈ ప్రకటన వెలువడింది.

గతేడాది ఫుమియో కిషిద రాజీనామా తర్వాత అధికార లిబరల్ డెమొక్రటిక్ పార్టీ అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన షిగెరు ఇషిబా.. అక్టోబర్‌లో ప్రధానిగాబాధ్యతలు చే పట్టారు. అయితే, ఈ జులైలో జరిగిన ఎన్ని కల్లో పార్లమెంట్ ఎగువ సభలో అధికార సంకీర్ణ ప్రభుత్వం మెజార్టీని సాధించలేకపో యింది. అంతకుముందు దిగువ సభలోనూ మెజార్టీ కోల్పోయింది. దీంతో స్వపక్ష సభ్యుల నుంచి ప్రధానిపై ఒత్తిడి పెరిగింది.

ఈ నేపథ్యంలో పార్టీ నాయకత్వ మార్పు కోసం ముందస్తు ఎన్నికల నిర్వహించా లా? వద్దా? అనే అంశంపై చర్చించేందుకు లిబరల్ డెమొక్రటిక్ పార్టీ సెప్టెంబర్ 8న నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమైంది. దీనికి ఆమోదం పొందితే ప్రధానిపై వర్చువల్ అవిశ్వాస తీర్మానం పెట్టే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే మీడియా సమావేశం నిర్వ హించిన ఇషిబా ప్రధాని పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీకి ప్రత్యా మ్నాయ నేతను ఎన్నుకునేందుకుగాను ఎన్నికలు నిర్వహించే ప్రక్రియను మొదలు పెడుతున్నట్లు చెప్పారు.

# భారత్‌పై నోరు పారేసుకున్న నవారో..

## ఫ్యాక్ట్ చెక్ చేసి తిప్పికొట్టిన ఎక్స్



భారత్ రష్యా సంబంధాలపై తరచూ నోరు పా రేసుకుంటున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సీనియర్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో మరోసారి తన అక్కసు వెళ్లగక్కారు. అయితే, ఆయన చేసిన ఆరోపణలను సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ Xలో ఫ్యాక్ట్ చెక్ చేసి తిప్పి కొట్టింది. ఇండియా తన స్వప్రయో జనాల కోసం రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తూ ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని పెంచి పోషిస్తోందని నవారో ఆరోపించారు. ఈ ఆరోపణలను X కమ్యూనిటీ నోట్ ద్వారా తోసిపుచ్చింది.

రష్యా ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని ప్రారంభిం చక ముందు ఇండియా మాస్కో నుంచి చమురును కొనుగోలు చేయలేదని నవారో తెలిపారు. యుద్ధం తర్వాతే తక్కువ ధరకు చమురు కొంటూ భారీగా లబ్ధి పొందుతోంద ని నవారో పోస్ట్ చేశారు. ఇండియా చమురు కొంటూ రష్యన్ యుద్ధ ప్రయత్నాలకు ఆర్థికం గా మద్దతు ఇస్తుందని ఆరోపించారు. అమెరి కన్లు ఉద్యోగాలు కోల్పోవడానికి భారతదేశం సుంకాలే కారణమని నిందించారు. అయితే, వివిధ విశ్వసనీయ వర్గాల సమాచారంతో X ఆయన ఆరోపణలను తిప్పికొట్టింది. భారతదేశం రష్యన్ చమురును కొనుగోలు చేయడం ప్రధానంగా ఇంధన భద్రత కోసమే నని కమ్యూనిటీ నోట్‌లో పేర్కొంది.


భారత్ స్వతహాగా వ్యవహరించడం అం తర్జాతీయ ఆంక్షలను ఉల్లంఘించినట్లు కాదని స్పష్టం చేస్తుంది. పాశ్చాత్య ఆంక్షల తర్వాత తగ్గింపు ధరల కారణంగా రష్యా నుంచి ఇండియా చమురు దిగుమతులు పె రిగాయని గుర్తు చేసింది. నవారో ఆరోపణలు కపటత్వానికి నిదర్శనమని.. అమెరికా ఇప్పటి కీ రష్యా నుంచి గణనీయమైన వస్తువులను దిగుమతి చేసుకుంటూనే ఉందని కూడా ఎత్తిచూపింది.

ఫ్యాక్ట్ చెక్ చేసిన X వాస్తవాలు వెల్లడించ డంతో నవారో ఇబ్బందుల్లో పడ్డారు. దీంతో ఆయన X అధినేత ఎలాన్ మస్క్‌పై విరు చుకుపడ్డారు. కమ్యూనిటీ నోట్‌ను "చెత్త" అని అభివర్ణించారు. ఎలోన్ మస్క్ తప్పుడు ప్రచారాన్ని అనుమతించారని ఆరోపించా రు. అతను తన వాదనలను రెట్టింపు చేస్తూ, ఇండియా లాభదాయకం కోసం మాత్రమే రష్యా చమురును కొనుగోలు చేస్తుందన్నా రు. "ఉక్రేనియన్లను చంపడం ఆపండి. అమె రికన్ ఉద్యోగాలను తీసుకోవడం ఆపండి" అని నవారో విమర్శలను మరింత తీవ్రతరం చేశారు.

నవారో, మస్క్ మధ్య నెలకొన్న విభేదాలను తాజా ఎపిసోడ్ మరోసారి ఎత్తిచూపుతోం ది. గతంలో మస్క్ టెస్లా కంపెనీని నవారో విమర్శించడం, ఆయనపై పదునైన వ్యక్తిగత విమర్శలతో మస్క్ విరుచుకుపడిన సంగతి తెలిసిందే.

# 800డ్రోన్లతో ఉక్రెయిన్‌పై విరుచుకుపడ్డ రష్యా..

## ఇప్పటి వరకు ఇదే అతిపెద్ద దాడి



ఉక్రెయిన్‌లో రష్యా దళాలు బీభత్సం సృ ష్టించాయి. ఆదివారం ఉదయం ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లోని కేబినెట్ బిల్డింగ్‌పై రష్యా అతిపెద్ద వైమానిక దాడులతో విరుచుకుప డింది. ఈ దాడిలో చిన్నారి సహా ఇద్దరు మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఉక్రెయిన్ దేశంపై రష్యా 805 డ్రోన్లతో దాడులు జరిపింది. వీటిలో పదుల సంఖ్యలో డ్రోన్లు, మిసైళ్లు ఉక్రెయిన్ కేబినెట్ బిల్డింగ్‌పై దాడి చేశాయి. బిల్డింగ్‌పై మొదట దట్టమైన పొగ కమ్ముకుంది. తేరుకునే లోపే కేబినెట్ బిల్డింగ్‌పై రష్యా ఆర్మీ.. డ్రోన్లు, మిసైళ్లను ప్ర యోగించింది. ఫలితంగా సగానికిపై కేబినెట్ బిల్డింగ్ ధ్వంసమైంది.

అయితే,రష్యా దాడిని ఉక్రెయిన్ బలగాలు తిప్పికొట్టాయి. 747 డ్రోన్లు,నాలుగు మిస్సై ళ్లను నిర్వీర్యం చేశామని ఉక్రెయిన్ మిలటరీ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ తైమూర్ టకాచెంకో తెలిపారు. ఇక, తొమ్మిది మిస్సైళ్లు, 56 డ్రోన్ దాడులు దేశవ్యాప్తంగా 37 ప్రాంతాల్లో దాడులు జరిపాయి. ఎనిమిది ప్రాంతాల్లో కూలిన డ్రోన్లు, మిస్సైళ్ల శకలాలు పడ్డాయి.

రష్యా భారీ ఎత్తున దాడులకు తెగబడటానికి ఉక్రెయిన్ కారణమని తెలుస్తోంది. హంగేరీ, స్లోవాకియా దేశాలకు రష్యా తన ప్రధాన చమురు కేంద్రమైన డ్రుర్భ్యా నుంచి చమురు సరఫరా చేస్తోంది. ఇటీవల, రష్యాలోని బ్ర యాన్స్ ప్రాంతం ఉనేచా నగరంలో డ్రుర్భ్యా ఆయిల్ పైప్‌లైన్‌పై ఉక్రెయిన్‌పై దాడి చేసింది. ఉక్రెయిన్ డ్రోన్ దళాలు 'కామికాజే డ్రోన్స్' ఉపయోగించి డ్రుర్భ్యా బూస్టర్ పంప్ స్టేషన్, ట్యాంక్ ఫార్మ్, ప్రధాన పంప్ విభాగాల్ని పేల్చి వేసింది. రష్యా తమ దేశంపై కొనసాగిస్తున్న యుద్ధ ప్రయత్నాలు నిలువరించేందుకు ఉక్రెయిన్ ఈ దాడి చేసింది. ఉనేచా చమురు కేంద్రం నుంచి స్టేషన్ ద్వారా సంవత్సరా నికి 60 మిలియన్ టన్నుల ముడి చమురు రవాణా జరుగుతుంది.

# వచ్చే నెలలో ట్రంప్, జిన్‌పింగ్ భేటీ



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దక్షిణ కొరియా పర్యటనకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఆయన చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో కూడా భేటీ కానున్న ట్లు సమాచారం. ఈ మేరకు పలు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి.

దక్షిణ కొరియాలో ఆసియా పసిఫిక్ ఆర్థిక సహకార వాణిజ్య మంత్రుల సమావేశం అక్టోబరులో జరుగనుంది. ట్రంప్‌తో పాటు ఆయన పరిపాలనాధికారులు ఈ సమావే శానికి హాజరయ్యేందుకు సిద్ధమైనట్లు తెలు స్తోంది. ఈ సమావేశంలో జిన్‌పింగ్ కూడా పాల్గొనే అవకాశం ఉంది. ఈ క్రమంలో ట్రంప్‌జిన్‌పింగ్‌ల మధ్య ద్వైపాక్షిక భేటీ జరిగే అవకాశం ఉన్నట్లు కథనాలు వెలువ డుతున్నాయి. ఇటీవల ట్రంప్, జిన్‌పింగ్‌లు ఫోన్‌లో మాట్లాడుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు, ఆయన సతీమణి మెలానియాలను చైనాలో పర్య టించాలని జిన్‌పింగ్ కోరారు. దీనికి ట్రంప్ కూడా అంగీకరించినట్లు తెలుస్తోంది. అయితే, ఈ భేటీకి సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. దక్షిణ కొరియా పర్యటనపై ఇంకా పూర్తి నిర్ణయం తీసుకోలే దని వైట్‌హౌస్ అధికారి తెలిపారు.

ఈ సమ్మిట్‌లో ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్‌తో కూడా ట్రంప్ సమావే శమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, దీనికి కిమ్ హాజరవుతారా లేదా అనే దానిపై స్పష్టత లేదు. దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జేమ్యుంగ్ ఇటీవల ట్రంప్‌ను కలిసి.. సమ్మిట్‌కు ఆహ్వానించారు. ఈ సందర్భంగా కిమ్‌ను కలిసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని లీతో ట్రంప్ పేర్కొన్నట్లు తెలుస్తోంది. "మేం చర్చలు జరుపుతాం. అతన్ని కలిసేందుకు ఎదురుచూస్తున్నాను. సంబంధాలు మెరుగుపరుచుకుంటాం" అని ట్రంప్ పేర్కొన్నట్లు సమాచారం. ఇటీవల చైనాలో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సులో భారత ప్రధాని మోదీ, జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్ కలుసుకున్న సంగతి తెలిసిందే. వీరి భేటీపై ట్రంప్ తన అక్కసు కూడా వెళ్లగక్కారు. ఆ మూడు దేశాలకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నట్లు ఆయన వ్యం గ్యంగా వ్యాఖ్యానించారు.

# భారత్, అమెరికా ఫ్రెండ్స్- కానీ మన దేశానికి మాత్రం మోదీ శత్రువే: ఖర్గే



భారత ప్రధాని నరేంద్ర మోదీ మన దేశానికి శత్రువంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికా ర్జున ఖర్గే విమర్శించారు. అమెరికా సుంకాల అంశాన్ని ప్రస్తావిస్తూ, ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మోదీ మళ్లీ స్నేహితులను కావొచ్చని వ్యాఖ్యానించారు. మోదీ, ట్రంప్ పరస్పరం ఓట్లు కోరినందున ఒకరికొకరు మంచిగా ఉండవచ్చని అన్నారు. ఈ మేరకు కర్ణాటకలోని కలబురిగిలో పలు వ్యాఖ్యలు చేశారు. మోదీ ట్రంప్ పొత్తు భారతదేశం ఖర్చుతో వచ్చిందని ఖర్గే పేర్కొన్నారు. "మీ రు(మోదీ) మీ సిద్ధాంతాల ప్రకారం నడు చుకోండి. కానీ దేశ ప్రజలను రక్షించండి. ఎందుకంటే దేశం ముందు. మీ స్నేహం ద్వితీయం" అని ఆయన నొక్కి చెప్పారు. భారతదేశం దశాబ్దాలుగా తటస్థత, అలీన విదేశాంగ విధానాన్ని అనుసరిస్తోందని, అది ఆ మార్గంలోనే కొనసాగాలని ప్రధానమం త్రిని ఖర్గే కోరారు. సవరించిన జీఎస్టీ రేట్లపై, పేదలకు ప్రయోజనం చేకూర్చే ఏ చర్యనైనా కాంగ్రెస్ స్వాగతిస్తుందని ఖర్గే అన్నారు. కానీ బీజేపీ ప్రభుత్వం సంవత్సరాలుగా ప్ర జలను హింసిస్తోందని ఆరోపించారు. "మేం ఆ అంశాన్ని ఎనిమిదేళ్ల క్రితం లేవనెత్తాం. రెండు శ్లాబులు ఉంటే అది పేద ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తుందని మేం చెప్పాం. కానీ వారు నాలుగు నుంచి ఐదు శ్లాబులను ప్రవేశపెట్టి ప్రజలను దోచుకున్నారు. ఎన్నిక లు సమీపించిన తర్వాత కొన్ని ఇబ్బందులను ఎదుర్కొని జీఎస్టీ శ్లాబులను సవరించారు" అని ఆయన పేర్కొన్నారు. చైనా చొరబాటు సమయంలో ఎవరూ భారత భూభాగంలో కి ప్రవేశించలేదని మోదీ గతంలో చేసిన వాదనను కూడా ఖర్గే ప్రస్తావించారు. ఇప్పుడు మోదీ స్వయంగా చైనాలోకి ప్రవే శించారని ఎద్దేవా చేశారు. జాతీయ ప్రయో జన సమస్యలపై ప్రతిపక్షాలు ఐక్యంగా ఉన్న ప్పటికీ, మోదీ మద్దతును దుర్వినియోగం చేయడానికి అది అనుమతించదని తేల్చిచె ప్పారు కాంగ్రెస్ అధ్యక్షుడు. "దేశం విషయా నికి వస్తే మేం ఒక్కటే. అందులో ఎటువంటి సందేహం లేదు. కానీ మేం మీకు మద్దతు ఇస్తున్నందున, మీరు ఏదైనా ఏకపక్షంగా చేయాలని దాని అర్థం కాదు. మేం దీన్ని నమ్మం" అని ఆయన అన్నారు. ట్రంప్‌తో బహిరంగంగా పొత్తు పెట్టుకోవడం ద్వారా భారత్ అంతర్జాతీయ ఖ్యాతిని మోజీ దె బ్బతీశారని ఖర్గే ఆరోపించారు. "'ట్రంప్ నా స్నేహితుడు', 'ఫిర్ ఏక్ బార్ ట్రంప్' (ట్రంప్, మరోసారి) అని చెప్పడం ద్వారా ఆయన భారత్ స్థానాన్ని పాడు చేశారు" అని ఆరోపించారు. బిహార్‌లో రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ హైలైట్ చేయాలని యోచిస్తున్న అంశాలను ఖర్గే వెల్లడించా రు. "మాకు చాలా సమస్యలు ఉన్నాయి. నిరుద్యోగం, శాంతిభద్రతలు, మహిళలపై లైంగిక దాడులు, దళితులు వెనుకబడిన తరగతులకు స్కాలర్‌షిప్‌లు అందడం లేదు. రైతులకు ఎరువులు అందడం లేదు. 'ఓట్ల చోరీ' అంశం కూడా మా ప్రధాన ఎజెండా" అని కాంగ్రెస్ అధ్యక్షుడు తెలిపారు. కర్ణాటక లోని కాంగ్రెస్ ప్రభుత్వం బ్యాలెట్ పేపర్లను ఉపయోగించి స్థానిక సంస్థల ఎన్నికలు ని ర్వహించాలని నిర్ణయించడం మంచిదేనని తెలిపారు. "మేం దీనిని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో దీనిని ప్రవేశపెట్టింది. నేను దానిని స్వాగతి స్తున్నాను" అని ఆయన తెలిపారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ఖాళీ కడుపుతోనే పాక్‌పై సెంచరీ చేశా: వీరేంద్ర సెహ్వాగ్

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు):

ఆసియాకప్2025కు మరో రెండు రోజుల్లో తెరలేవనుంది. సెప్టెంబర్ 9న అబుదాబి వేదికగా అఫ్గానిస్తాన్‌హాంకాంగ్ మ్యాచ్‌తో ఈ మెగా టోర్నీ ప్రారంభం కానుంది. అయితే ఈ మల్టీ నేషనల్ టోర్నమెంట్‌లో భారత్‌పాకిస్తాన్ మ్యాచ్ కోసం అభిమానులు వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు. దాదాపు ఆరు నెలల తర్వాత క్రికెట్ మైదానంలో చిరకాల ప్రత్యర్థులు అమీతుమీ తెల్చుకోనున్నారు.

సెప్టెంబర్ 14న దుబాయ్ వేదికగా దాయాదుల పోరు జరగనుంది. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ అధికారిక బ్రాడ్ కాస్టర్ సోన్ స్పోర్ట్స్ నెట్ వర్క్‌కు ఇంటర్వ్యూ ఇచ్చాడు. పాకిస్తాన్‌తో తన ఆడిన రోజులను సెహ్వాగ్ గుర్తు చేసుకున్నాడు. పాక్‌పై ఓడిపోయినా ప్రతీసారి తన అసహనానికి లోనయ్యేవాడని అని అతడు తెలిపాడు.

"పాకిస్తాన్‌పై ఓడిపోయిన ప్రతీసారి నేను కుంగిపోయేవాడిని. ఫలితంగా నా ఏకాగ్రతను కోల్పోయేవాడని. ఆ సమయంలో ప్రతిదీ కోల్పోయినట్లు అన్పించేది" అని సెహ్వాగ్ చెప్పుకొచ్చాడు.

కాగా ఈ నజాఫ్‌గఢ్ నవాబుకు ప్రత్యర్ధి పాకిస్తాన్ అయితే చాలు ఆకాశమే హద్దుగా చెలరేగిపోయేవాడు. ముఖ్యంగా టెస్టుల్లో అయితే పాక్‌కు చుక్కలు చూపించేవాడు. సెహ్వాగ్ తన తొలి ట్రిపుల్ సెంచరీని పాక్ పైనే నమోదు చేశాడు.

2008లో పాకిస్తాన్ టూర్‌లో కరాచీ వేదికగా జరిగిన వన్డే మ్యాచ్‌లో సెహ్వాగ్ ఆడిన ఇన్నింగ్స్ ఎప్పటికి అభిమానులకు గుర్తుండిపోతుంది. 300 పరుగుల టార్గెట్‌ను ఛేధించే క్రమంలో వీరు సూపర్ సెంచరీతో చెలరేగాడు. 95 బంతుల్లోనే 12 ఫోర్లు, 5 సిక్సర్లతో 119 పరుగులు సాధించాడు. ఈ సెంచరీ కోసం కూడా తాజా ఇంటర్వ్యూలో వీరేంద్రుడు మాట్లాడాడు.

"కరాచీ వన్డే రోజున నేను ఊపవాసంతో ఉన్నాను. ఖాళీ కడుపుతో బ్యాటింగ్ చేయాల్సి వచ్చింది. కానీ ఆ మ్యాచ్‌లో పరుగులు సాధించి నా ఆకలిని తీర్చుకున్నాను" అని సెహ్వాగ్ పేర్కొన్నాడు.



# 342 పరుగుల తేడాతో...



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు):

- వన్డేల్లో పరుగుల పరంగా అతి పెద్ద విజయం సాధించిన ఇంగ్లండ్
- జో రూట్, బెథెల్ సెంచరీలు
- చివరి వన్డేలో ఘోరంగా ఓడిన దక్షిణాఫ్రికా

వన్డే క్రికెట్ చరిత్రలో ఇంగ్లండ్ జట్టు అరుదైన రికార్డు తమ పేరిట లిఖించుకుంది. దక్షిణాఫ్రికాతో తొలి రెండు వన్డేల్లో ఓడి ఇప్పటికే సిరీస్ కోల్పోయిన ఇంగ్లండ్ జట్టు ఆఖరి వన్డేలో విశ్వరూపం కనబర్చింది. బ్యాటర్ల జోరుకు బౌలర్ల విజృంభణ తోడవడంతో ఆదివారం జరిగిన మూడో మ్యాచ్‌లో ఇంగ్లండ్ 342 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను మట్టికరిపించింది. అంతర్జాతీయ వన్డేల్లో పరుగుల పరంగా ఇదే అతిపెద్ద విజయం కాగా... రెండేళ్ల క్రితం శ్రీలంకపై భారత్ నమోదు చేసుకున్న 317 పరుగుల గెలుపు రెండో స్థానానికి చేరింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 414 పరుగులు చేసింది. 21 ఏళ్ల జాకబ్ బెథెల్ (82 బంతుల్లో 110; 13 ఫోర్లు, 3 సిక్స్‌లు), సీనియర్ ప్లేయర్ జో రూట్ (96 బంతుల్లో 100; 6 ఫోర్లు) సెంచరీలతో కదంతొక్కగా... జేమీ స్మిత్ (48 బంతుల్లో 62; 9 ఫోర్లు, 1 సిక్స్), జోస్ బట్లర్ (32 బంతుల్లో 62 నాటౌట్; 8 ఫోర్లు, 1 సిక్స్) హాఫ్‌సెంచరీలతో ఆకట్టుకున్నారు. ఆరంభం నుంచే ఇంగ్లండ్ బ్యాటర్లు ధాటిగా ఆడగా... ఆఖర్లో బట్లర్ మెరుపు ఇన్నింగ్స్‌తో జట్టుకు భారీ స్కోరు అందించాడు. దక్షిణాఫ్రికా బౌలర్లలో కేశవ్ మహరాజ్, కార్బిన్ బాష్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. అనంతరం లక్ష్యఛేదనలో దక్షిణాఫ్రికా 20.5 ఓవర్లలో 72 పరుగులకే ఆలౌటైంది. గత రెండు మ్యాచ్‌ల్లో చక్కటి ప్రదర్శనతో ఆకట్టుకున్న సఫారీలు... భారీ లక్ష్యఛేదనలో పోరాడకుండానే చేతులెత్తేశారు. కార్బిన్ బాష్ (20), కేశవ్ మహరాజ్ (17), ట్రిస్టన్ స్టబ్స్ (10) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. మార్‌క్రమ్ (0), రికెల్టన్ (1), ముల్డర్ (0), బ్రిట్‌జ్‌కీ (4), బ్రేవిస్ (6) విఫలమయ్యారు. ఇంగ్లండ్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్ (4/18), ఆదిల్ రషీద్ (3/13) విజృంభించారు. ఆర్చర్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'... రూట్, కేశవ్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' అవార్డులు దక్కాయి. ఇరు జట్ల మధ్య బుధవారం నుంచి టి20 సిరీస్ ప్రారంభం కానుంది.

# బీసీసీఐ అత్యంత సంపన్న బోర్డు ఖాతాలో రూ.20,000+ కోట్లు!

ప్రపంచంలోనే అత్యంత సంపన్న క్రికెట్ బోర్డు బీసీసీఐ. మరి అది ఎంత రిచ్చో తెలిస్తే కళ్లు బైర్లు కమ్మాల్సిందే. బీసీసీఐ ఖాతాలో రూ. 20 వేల కోట్లకుపైగా నిధులు ఉన్నట్లు కథనాలు వస్తున్నాయి. మరీ ముఖ్యంగా గత ఐదేళ్లలో బోర్డు సంపద దాదాపు మూడు రెట్లు పెరిగినట్లు సమాచారం. అత్యంత విజయవంతమైన ఐపీఎల్‌తో బోర్డుకు భారీగా ఆదాయం వస్తోంది. అలాగే ఐసీసీ నుంచి అందే వాటాతోపాటు అంతర్జాతీయ, దేశవాళీ మ్యాచుల మీడియా హక్కుల నుంచి ఆదాయం అందుతోంది. బీసీసీఐ 202324 ఆర్థిక సంవత్సరానికిగాను రూ. 1,623 కోట్ల మిగులు నమోదు చేసింది. ఇది అంతకుముందు ఏడాది రూ.1,167 కోట్లుగా ఉండేది. సెప్టెంబర్ 28న బీసీసీఐ ఏజీఎం జరగనుంది. ఈ క్రమంలో 2024 అకౌంట్స్‌కు సంబంధించిన స్టేట్‌మెంట్ వివరాలు బయటకొచ్చాయి. క్రీడా వర్గాల సమాచారం మేరకు.. బీసీసీఐ వద్ద 2019 నాటికి రూ.6 వేల కోట్లు మాత్రమే ఉండేవి. అయితే, గత ఐదేళ్లలో అదనంగా రూ.14,627 కోట్ల సంపదను సృష్టించింది. దీంతో మొత్తం రూ.20,686 కోట్లకు చేరింది. మరే ఇతర క్రికెట్ బోర్డు వద్ద కూడా ఇంత మొత్తం ఉండే అవకాశం లేదు.

"బీసీసీఐ సభ్యులకు కార్యదర్శి సమర్పించిన వివరాల ప్రకారం.. 2019లో రాష్ట్ర సంఘాలకు చెల్లించాల్సిన వాటితో కలిపి బ్యాంక్ బ్యాలెన్స్ అండ్ క్యాష్ రూ.6,059 కోట్లు ఉండేది. ఇప్పుడు ఆయా సంఘాలకు చెల్లించినది పోగా మిగులు రూ.20,686 కోట్లకు చేరింది. గత ఐదేళ్లలో రూ.14,627 కోట్ల సంపద అదనంగా వచ్చి చేరింది. ఒక్క గతేడాదే రూ.4,193 కోట్ల ఆదాయం వచ్చింది. 202324 ఆర్థిక సంవత్సరంలో బీసీసీఐ రూ. 1,200 కోట్లను మైదానాల్లో మౌలిక సదుపాయాల కోసం కేటాయించింది. ప్లాటినమ్ జూబ్లీ ఫండ్‌గా రూ. 350 కోట్లు, క్రికెట్ అభివృద్ధి కోసం రూ. 500 కోట్లు కేటాయించింది. రాష్ట్ర క్రికెట్ సంఘాలు రూ.1,990 కోట్లు అందుకొన్నాయి" అని క్రికెట్ వర్గాలు వెల్లడించాయి. ఈ వివరాలకు అధికారికంగా 28న జరిగే ఏజీఎంలో ఆమోదం తెలపడమే తరువాయి.

# సౌత్ ఇండియా జోనల్ కరాటే ఛాంపియన్ షిప్ విజేతలను అభినందించిన ఎమ్మెల్యే మర్రి

మల్కాజ్గిరి, సెప్టెంబర్ 7 (తెలంగాణ ముచ్చట్లు)

బెంగళూరులో ఇటీవల జరిగిన సౌత్ ఇండియా జోనల్ కరాటే ఛాంపియన్‌షిప్ 2025లో మల్కాజ్గిరి ప్రాంతానికి చెందిన విద్యార్థులు ప్రతిభను చాటుతూ గోల్డ్, సిల్వర్, బ్రాంచ్ మెడల్‌స్‌ను సాధించారు. ముఖ్యంగా అండర్18 విభాగంలో రాష్ట్రానికి పేరు తీసుకొచ్చారు.విజేతలను క్యాంపు కార్యాలయంలో కలిసి స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఆయన మాట్లాడుతూ, "కరాటే వంటి ఆత్మరక్షణ క్రీడలు పిల్లల్లో శారీరక, మానసిక శక్తిని పెంచడమే కాకుండా, నాయకత్వ లక్షణాలను కూడా అభివృద్ధి చేస్తాయి. ఇటువంటి విజయాలు యువతకు ఆదర్శంగా నిలుస్తాయి" అని తెలిపారు.కరాటే శిక్షకుడు శివ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన విద్యార్థులు, స్థానిక




నాయకులు భాగ్యనంద్ రావు, శివ శంకర్‌తో కలిసి ఈ విజయాన్ని సాధించారు. గోల్డ్ మెడల్‌స్‌ను సాధించిన సహస్ర, అభిలాష్‌తో పాటు సిల్వర్, బ్రాంచ్ కేటగిరీల్లో మెడల్స్ సాధించిన పిల్లలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.విద్యార్థుల విజయానికి వెనుక ఉన్న తల్లిదండ్రులు, కోచ్‌లను కూడా ప్రశంసిస్తూ, భవిష్యత్‌లో మరిన్ని అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమానికి స్థానిక ప్రజలు, క్రీడాభిమానులు పెద్ద ఎత్తున హాజరై చిన్నారులను ఉత్సాహపరిచారు.

# సబలెంకా విజయఢంకా



**మళ్లీ యుఎస్ ఓపెన్ కైవసం.. ఫైనల్లో అనిసిమోవాపై గెలుపు**

డిఫెండింగ్ ఛాంపియన్ సబలెంకా అదరగొట్టింది. ఫామ్ కొనసాగిస్తూ.. ప్రస్తుత మహిళల టెన్నిస్‌లో హార్డ్ కోర్టులో తన ప్రత్యేకతను నిరూపించుకుంటూ.. మరోసారి యుఎస్ ఓపెన్ ఛాంపియన్ అయింది. మహిళల సింగిల్స్ ఫైనల్లో టాప్ సీడ్ సబలెంకా (బెలారస్) 63, 76 (73)తో ఎనిమిదో సీడ్ అనిసిమోవా (అమెరికా)ను ఓడించింది. మ్యాచ్‌లో ఆధిపత్యం సబలెంకాదే అయినా.. అనిసిమోవా తన పోరాటంతో ఆకట్టుకుంది. ముఖ్యంగా రెండో సెట్లో సబలెంకాను బాగా ఇబ్బందిపెట్టింది. అయినా ఒత్తిడిని తట్టుకుని సబలెంకా నిలిచింది. తొలి సెట్లో బలమైన ఫోర్‌హ్యాండ్ షాట్లతో సబలెంకా.. మెరుపు క్రాస్ కోర్టు విన్నర్లతో అనిసిమోవా విజృంభించడంతో మ్యాచ్ ఆసక్తికరంగా సాగింది. తొలి నాలుగు గేమ్‌లలోనే ఒకరి సర్వీసులు ఒకరు బ్రేక్ చేసుకున్నారు. అయితే ఎనిమిదో గేమ్‌లో మరో బ్రేక్ సాధించిన సబలెంకా 53తో ఆధిక్యంలోకి వెళ్లింది. అదే జోరుతో సెట్ గెలిచింది. రెండో సెట్లో సబలెంకా మరింత దూకుడుగా.. ఆత్మవిశ్వాసంతో ఆడింది. బలమైన సర్వీసులతో ప్రత్యర్థికి పరీక్ష పెట్టింది. 31తో ఆధిక్యంలో నిలవడంతో సబలెంకా తేలిగ్గా రెండో సెట్, మ్యాచ్ గెలుస్తుందేమో అనిపించింది.

ఓటమికి చేరువలో ఉన్న స్థితిలో అనిసిమోవా గొప్పగా పోరాడింది. సబలెంకా 54తో ఛాంపియన్‌షిప్ కోసం సర్వీస్ చేస్తున్న దశలో ఈ అమెరికా అమ్మాయి బ్రేక్ సాధించింది. రిటర్న్ చేసే క్రమంలో సబలెంకా ఓ షాట్‌ను నెట్‌కు కొట్టడంతో అనిసిమోవా 55తో స్కోరు సమం చేసింది. అదే జోరుతో సెట్‌ను టైబ్రేకర్‌కు మళ్లించింది. మ్యాచ్ మలుపు తిరుగుతుందేమో అనిపించిన సందర్భమిది. తానాడిన గత రెండు ఫైనల్‌స్‌లో ఒత్తిడికి చిత్తయిన సబలెంకా ఈసారి ఆ పరిస్థితి రానీయలేదు. తప్పులకు తావీయకుండా ప్రత్యర్థిపై తన ఒత్తిడిని మళ్లించిన సబలెంకా.. టైబ్రేకర్‌లో పైచేయి సాధించింది. మెరుపు సర్వీసులతో విజృంభించిన ఆమె.. సెట్‌తో పాటు మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. తన సర్వీస్‌లో అనిసిమోవా షాట్‌ను కోర్టు బయటకు కొట్టడంతో సబలెంకా సంబరాల్లో మునిగిపోయింది. మ్యాచ్‌లో ఒక ఏస్, 13 విన్నర్లు కొట్టిన ఆమె.. అయిదుసార్లు ప్రత్యర్థి సర్వీస్ బ్రేక్ చేసింది. 29 అనవసర తప్పిదాలు, 7 డబుల్‌ఫాల్ట్స్ చేసిన అనిసిమోవా మూల్యం చెల్లించుకుంది. మరోవైపు పురుషుల డబుల్స్ టైటిల్‌ను గ్రానోలర్స్ (స్పెయిన్)జెబాలాస్ (అర్జెంటీనా) జంట గెలుచుకుంది. ఫైనల్లో గ్రానోలర్స్ ద్వయం 36, 76 (74), 75తో సాలిస్‌బరిస్కూప్‌స్కీ (బ్రిటన్) జంటను ఓడించింది. 4 సబలెంకా సాధించిన గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు. ఆస్ట్రేలియన్ ఓపెన్ (2023, 24), యుఎస్ ఓపెన్ (2024, 2025)లో రెండేసి టైటిళ్లు గెలిచింది.

యుఎస్ ఓపెన్ టైటిల్ నెగ్గిన సబలెంకాకు రూ.44 కోట్ల ప్రైజ్‌మనీ దక్కింది.

ఫ్రెంచ్ ఓపెన్ పేరు చెబితే రఫెల్ నాదల్, వింబుల్డన్ అనగానే ఫెదరర్ గుర్తుకొస్తారు. మరి ప్రస్తుత మహిళల టెన్నిస్‌లో హార్డ్ కోర్టులు అనగానే సబలెంకా పేరు చెప్పాలేమో! తన ఆటతో ఆమె వేసిన ముద్ర అలాంటిది. ఇప్పటిదాకా సబలెంకా గెలిచిన నాలుగు గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు ఈ కోర్టుల్లో సాధించినవే. హార్డ్ కోర్టుల్లో 2023 నుంచి మొదలైన సబలెంకా ప్రస్థానం ఇప్పటికి అప్రతిహతంగా సాగుతోంది. 27 ఏళ్ల ఈ బెలారస్ అమ్మాయి..గత మూడేళ్ల నుంచి హార్డ్‌కోర్టుల్లో ఆడిన 41 మ్యాచ్‌ల్లో 39 గెలిచింది. యుఎస్ ఓపెన్లో చివరి మూడేళ్లూ ఆమె ఫైనల్‌కు వచ్చింది. 2023 టోర్నీ తుది పోరులో కొకో గాఫ్ చేతిలో పరాజయం చవిచూసిన సబలెంకా.. పోయిన చోటే వెతుక్కుంది. అక్కడే వరుసగా రెండు టైటిళ్లు (2024, 25) సాధించింది. చరిత్రలో వరుసగా ఆరు హార్డ్‌కోర్టు గ్రాండ్‌స్లామ్ ఫైనల్‌స్‌కు అర్హత సాధించిన మూడో ప్లేయర్ సబలెంకా. అమెరికా అమ్మాయిలు కొకో గాఫ్, అనిసిమోవా, జెస్సికా పెగులా బరిలో ఉన్న యుఎస్ ఓపెన్లో టైటిల్ నిలబెట్టుకోవడం అంత తేలిక కాదు. అందులోనూ గత రెండు గ్రాండ్‌స్లామ్ ఫైనల్‌స్‌లో ఓడి.. మానసికంగా వెనుకంజలో ఉన్న సబలెంకా.. యుఎస్ ఓపెన్లో విజేతగా నిలుస్తుందని ఎవరూ ఊహించలేదు. ఈ టోర్నీకి ముందు పడిన శ్రమ.. ఎలాగైనా సాధించాలన్న పట్టుదల ఫ్లషింగ్ మెడోస్‌లో మరోసారి ఆమెను విజేతగా నిలబెట్టాయి. కోచ్ ఆంటోన్ డుబ్రోవ్, ప్రాక్టీస్ భాగస్వామి ఆండ్రి వెస్లెవ్‌స్కీ, ఫిట్‌నెస్ కోచ్ జేసర్ స్టాకీ.. సబలెంకాకు మద్దతుగా నిలిచారు. మనసు ప్రశాంతంగా ఉండేందుకు పుస్తక పఠనం చేయడం కూడా సబలెంకాకు లాభించింది. ఎర్రమట్టి కోర్టుల్లో ఆడే ఫ్రెంచ్ ఓపెన్‌లో ఇగా స్వైటెక్ అదరగొడుతుంటే.. సబలెంకా యుఎస్, ఆస్ట్రేలియన్ ఓపెన్‌లను తన చిరునామాగా మార్చుకుంది.

# బిగ్ బాస్ 9 తెలుగు కంటెస్టెంట్స్ లిస్ట్: సామాన్యులు, తారలు వీరే




మన తెలుగు బుల్లితెర దగ్గర సెన్సేషనల్ గ్రాండ్ రియాలిటీ షో ఏదన్నా ఉంది అంటే అది బిగ్ బాస్ షో అనే చెప్పాలి. ఇండియా లోనే హైయెస్ట్ రేటింగ్ మన తెలుగు వెర్షన్ కి సొంతం అందుకే తెలుగు బిగ్ బాస్ షో పరంగా చాలా కేర్ ఉంటుంది. ఇలా మొత్తం 8 సీజన్స్ విజయవంతంగా ముగిసిన తర్వాత ఇప్పుడు వస్తున్న తొమ్మిదో సీజన్ పట్ల మంచి హైప్ నెలకొంది.

ఈసారి సామాన్యులు, ఎంటర్టైన్మెంట్ తారలు కలిసి ఆడియెన్స్ కి ట్రీట్ ఇవ్వనున్నారు. ఇలా ఈసారి ఎవరెవరు కనిపిస్తారు అనేది మరింత ఆసక్తిగా మారగా నేడు గ్రాండ్ లాంచ్ ఈవెంట్ తో బిగ్ బాస్ హౌస్ లోకి అడుగు పెట్టేందుకు ఒకొక్కరు సిద్ధం అయ్యారు. ఇలా వచ్చిన వారి లిస్ట్ చూసినట్టు అయితే.

**తారలు/ ఇన్ఫ్లుయెన్సర్స్:**

1. 'నువ్వు నాకు నచ్చావ్' నటి ఫ్లోరా సైని
2. 'అగ్ని పరీక్ష' సీరియల్ నటి తనూజ పుట్టస్వామి
3. 'జబర్దస్త్' ఫేమ్ ఇమ్మానుయేల్
4. 'రాను బొంబాయ్ కి రాను' ఫేమ్ రాము రాథోడ్
5. 'బుజ్జిగాడు' నటి సంజన గల్రాని
6. సీరియల్ నటి రీతూ చౌదరి
7. డాన్స్ కొరియోగ్రాఫర్ శ్రష్టి వర్మ
8. నటుడు భరణి శంకర్
9. కమెడియన్ సుమన్ శెట్టి
10. ప్రియా శెట్టి

**సామాన్యులు:**


1. శ్రీజ దమ్ము, 2. డెమోన్ పవన్
3. హరిత హరీష్, 4. కళ్యాణ్ పడాలా
5. మనీష్ మర్యాద

వీరు అంతా ఇక నుంచి బిగ్ బాస్ హౌస్ లోకొనసాగనున్నారు. మరి వీరి జర్నీ ఎలా ఉంటుందో చూడాలి.

## 'ఆంధ్ర కింగ్ తాలూకా' నెక్స్ట్ సాంగ్ రిలీజ్‌కి టైం ఫిక్స్!

టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో రామ్ పోతినేని హీరోగా భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా దర్శకుడు మహేష్ బాబు పి తెరకెక్కిస్తున్న అవైటెడ్ చిత్రమే "ఆంధ్ర కింగ్ తాలూకా". మంచి అంచనాలు ఉన్న ఈ సినిమాని మేకర్స్ పక్కా ప్లానింగ్ అప్డేట్స్ తో తీసుకొస్తున్నారు. అలా ఈ సినిమా నుంచి ఇది వరకే వచ్చిన ఫస్ట్ సాంగ్ సూపర్ హిట్ అయ్యింది.

ఇక రెండో సాంగ్ గా పప్పి షేమ్ అంటూ రివీల్ చేసిన సాంగ్ ప్రోమోకి కూడా మంచి రెస్పాన్స్ వచ్చింది. మరి ఈ ఫుల్ లిరికల్ సాంగ్ కి ఇపుడు టైం ఫిక్స్ అయ్యింది. దీనితో ఈ సాంగ్ ని మేకర్స్ రేపు సెప్టెంబర్ 7న సాయంత్రం 4 గంటల 5 నిమిషాలకి రిలీజ్ చేస్తున్నట్టు అనౌన్స్ చేశారు. ఇక ఈ సినిమాకి తమిళ హిట్ సంగీత దర్శకుడు వివేక్ – మెర్విన్ లు సంగీతం అందిస్తుండగా మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే. అలాగే ఈ నవంబర్ 28న సినిమా గ్రాండ్ గా రిలీజ్ కి రాబోతుంది.







## దుమ్ము లేపుతున్న 'లిటిల్ హార్ట్స్ '.. జాక్ పాటే.!

యంగ్ అండ్ టాలెంటెడ్ నటుడు మౌళి తనూజ్ హీరోగా పరిచయం అవుతూ చేసిన లేటెస్ట్ చిత్రమే "లిటిల్ హార్ట్స్". దర్శకుడు సాయి మార్తాండ్ కి కూడా మొదటి సినిమా ఇదే కాగా వీరు తమ డెబ్యూ చిత్రం తోనే అదరగొట్టి దుమ్ము లేపుతున్నారు. ముఖ్యంగా పైడ్ ప్రీమియర్స్ నుంచే సాలిడ్ రెస్పాన్స్ ని అందుకున్న ఈ చిత్ర యూనిట్ ఇపుడు వసూళ్లు ఇంకా బుకింగ్స్ పరంగా కూడా స్ట్రాంగ్ హోల్డ్ కనబరుస్తుంది. అంత పోటీలో దిగినప్పటికీ ఈ సినిమా యూఎస్ మార్కెట్ లో డామినేషన్ చూపిస్తున్నట్టు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. దీనితో లిటిల్ హార్ట్స్ మేకర్స్ మాత్రం మంచి జాక్ పాట్ కొట్టారని చెప్పొచ్చు. ఇక ఈ సినిమాలో శివాని నాగారం హీరోయిన్ గా నటించగా రాజీవ్ కనకాల తదితరులు నటించారు. అలాగే ఆదిత్య హాసన్, ఈటీవీ ఒరిజినల్స్ వారు నిర్మాణం వహించారు.

# 'మిరాయ్'లో AI విజువల్స్.. అందరి నోర్లు మూయించిన తేజ



ఇటీవల మన తెలుగు సినిమా నుంచి వస్తున్న సినిమాల్లో యువ దర్శకులు తమ సత్తా చాటుతూ గ్రాండ్ విజువల్ ట్రీట్ ని అయితే అందిస్తున్నారు. మరి ఈ సినిమాలలో లేటెస్ట్ గా వస్తున్న అవైటెడ్ చిత్రమే "మిరాయ్". యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో తేజ సజ్జ హీరోగా ఈగల్ సినిమాతో మనకి కూడా ఒక లోకేష్ కనగరాజ్ ఉన్నాడు అని చూపించిన దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని కాంబినేషన్ నుంచి వస్తున్న ఈ సినిమాలో AI విజువల్స్ ఉన్నాయని ఓ టాక్ సోషల్ మీడియాలోనే కాకుండా సినీ వర్గం మీడియా పీపుల్ లో కూడా ఉంది. ముఖ్యంగా మొన్న టీజర్ లో వచ్చిన విజువల్స్ కూడా కొన్ని AI తో చేసినవే అని చాలా సింపుల్ గా కూడా మాట్లాడేశారు. కానీ ఈ కామెంట్స్ అన్నిటినీ యంగ్ హీరో ఖండించాడు. ఎన్నో కోట్లు పెట్టి సినిమాలు చేస్తున్నామని అలాంటి వాటిలో AI సాయం తీసుకున్నాం అనేది చాలా సిల్లీ అంశం అని కొట్టి పారేసాడు. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ గారికే ఒక సీజీ కంపెనీ ఉందని ఈ సినిమా కోసం సీజీ టీం అంతా రోజుకి 18 గంటలు వర్క్ చేసే వారని తన దగ్గర సీజీ వర్క్ తాలూకా ఫుటేజ్ కూడా ఉందని చూపించడం జరిగింది. దీనితో మిరాయ్ విషయంలో జరుగుతున్నా నెగిటివ్ కామెంట్స్ ని తేజ సజ్జ సైలెన్స్ చేసేశాడని చెప్పవచ్చు.



# ఒకే ఫ్రేమ్ లో మలయాళ మెగాస్టార్స్!

మలయాళ సినిమా దగ్గర ఉన్నటువంటి బిగ్గెస్ట్ స్టార్స్ లో మోహన్ లాల్ అలాగే మమ్ముట్టిల కోసం అందరికీ తెలిసిందే. ఇప్పటికీ కూడా వీరి సినిమాలు వస్తున్నాయి అంటే మలయాళ ఇండస్ట్రీ బాక్సాఫీస్ షేక్ అవ్వాల్సిందే. మరి నేడు మమ్ముట్టి పుట్టినరోజు సందర్భంగా అనేక సినీ ప్రముఖులు తనకి బర్త్ డే విషెస్ చేస్తున్నారు.మరి లేటెస్ట్ గా తన సమఉజ్జి మోహన్ లాల్ స్పెషల్ విషెస్ చెప్పడం వైరల్ గా మారింది. తాము ఇద్దరూ కలిసి ఉన్న బ్యూటిఫుల్ మూమెంట్ పిక్ ని తాను షేర్ చేసుకొని విష్ చేశారు. మరి ఇందులో ఇద్దరు మెగా హీరోస్ రాయల్ లుక్ లో కనిపిస్తున్నారు. దీనితో వీరి ఫ్యాన్స్ ఈ ఫ్రేమ్ చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక రీసెంట్ గానే మోహన్ లాల్ నుంచి హృదయపూర్వం సినిమా రాగా మమ్ముట్టి మహేష్ నారాయణన్ తో ఓ సినిమా చేస్తున్నారు.

# ప్రపంచ సినిమా షేకయ్యేలా?

ప్రస్తుతం దేశంలో నిర్మితమవుతున్న పాన్ వరల్డ్ సినిమాల్లో 'SSMB 29' అగ్రభాగంలో ఉంటుంది. సూపర్‌స్టార్ మహేశ్‌బాబు కథానాయకుడిగా విఖ్యాత దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి తెరకెక్కిస్తున్న సినిమా కావడమే ఈ హైప్‌కు కారణం. నిధి అన్వేషణ నేపథ్యంలో సాగే అడ్వెంచరస్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం కెన్యాలో జరుగుతున్నది. ఈ షెడ్యూల్‌కు చెందిన ఆసక్తికరమైన వివరాలు కూడా బయటకు వచ్చాయి. ఈ ఏడాది నవంబర్‌లో ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ని హాలీవుడ్ లెజెండరీ డైరెక్టర్ జేమ్స్ కామెరాన్ చేతుల మీదుగా విడుదల చేసేందుకు రాజమౌళి సన్నాహాలు చేస్తున్నట్టు ఇప్పటికే వార్తలొచ్చాయి.




# మాస్ డ్యాన్స్ చేస్తారా?



మాస్ డ్యాన్స్ చేస్తారా? రొమాంటిక్ సాంగ్ పాడుకుంటారా? ఇంతకీ చిరంజీవి-నయనతార ఏ తరహా పాట చేయనున్నారు? అనే చర్చ జరుగుతోంది. ఈ చర్చకు కారణం ఈ ఇద్దరూ పాల్గొనగా ఒక పాట చిత్రీకరించడానికి సన్నాహాలు చేస్తోంది 'మన శంకరవరప్రసాద్ గారు' యూనిట్. చిరంజీవి హీరోగా నయనతార హీరోయిన్‌గా అనిల్ రావిపూడి దర్శకత్వంలో సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్న చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు'. ఇటీవల ఆరంభమైన ఈ చిత్రం కొత్త షెడ్యూల్‌లో చిరంజీవి, నయనతార, ఇతర ముఖ్య తారలు పాల్గొనగా టాకీ పార్ట్ షూట్ చేశారు. నేటి నుంచి చిరంజీవి, నయనతార పాల్గొనగా హైదరాబాద్‌లో ఒక పాట చిత్రీకరించనున్నట్లు యూనిట్ పేర్కొంది. "భీమ్స్ సిసిరోలియో ఈ సినిమా కోసం అద్భుతమైన ఆల్బమ్ రూపొందించారు. చిరంజీవి-నయనతారపై చిత్రీకరించే పాటకు డ్యాన్స్ మాస్టర్ విజయ్ పోలంకి కొరియోగ్రఫీ చేస్తారు" అని యూనిట్ తెలియజేసింది. అయితే... ఇది మాస్ నంబరా? రొమాంటిక్ సాంగా? అనేది తెలియాల్సి ఉంది. వచ్చే సంక్రాంతికి రిలీజ్ కానున్న ఈ చిత్రానికి కెమెరా: సమీర్ రెడ్డి.

# 'కిష్కింధపురి' ఆడియన్స్‌ను ఎంగేజ్ చేస్తుంది..!




బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ నటించిన మిస్టీరియస్ హారర్ థ్రిల్లర్ 'కిష్కింధపురి' సెప్టెంబర్ 12న విడుదల కానుంది. దీనికి కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహించగా, నిర్మాతగా సాహు గారపాటి వ్యవహరిస్తున్నారు. ఈ చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా సాహు గారపాటి మీడియాతో ఈ చిత్ర విశేషాలు పంచుకున్నారు.

**ఈ చిత్ర కథ ఎలా ఉండబోతుంది..?**

ఇప్పటివరకు వచ్చిన హారర్ కథల కంటే ఇది భిన్నమైన కథ. రేడియో నుంచి వచ్చే వాయిస్ చుట్టూ అద్భుతమైన హారర్ ఎలిమెంట్స్ ఉంటాయి.

**ఈ కథ విన్నప్పుడు మీ ఫీలింగ్..?**

కథ విన్నప్పుడు కలిగిన ఎక్సైట్మెంట్, సినిమా చూసిన తర్వాత మరింత పెరిగింది. సినిమా టాప్ టెక్నీషియన్లతో రూపొందించబడింది.



**హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పాత్ర ఎలా ఉంటుంది..?**

సాయి శ్రీనివాస్ కమర్షియల్ హీరోగా పేరు తెచ్చుకున్నప్పటికీ, ఈ హారర్ చిత్రంలో ఆయన నటన కొత్తగా కనిపిస్తుంది.

**ఈ చిత్ర సంగీతం గురించి..?**

అజినీష్ షెడ్యూల్ కుదరకపోవడంతో, చైతన్ భరత్ మ్యూజిక్ అందించాడు. రీరికార్డింగ్ అద్భుతంగా వచ్చింది.

**హీరోయిన్ అనుపమ గురించి..?**

ఆమెకు ఇది పెర్ఫామెన్స్ ఓరియెంటెడ్ రోల్. కథ వినగానే వెంటనే ఒప్పుకుంది.

**ఈ సినిమా ప్రేక్షకులకు ఎలాంటి ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది.?**

హాలీవుడ్ స్థాయిలో విజువల్స్, మ్యూజిక్ ఉంటాయి. థ్రిల్‌తో పాటు షాక్ ఫ్యాక్టర్స్ కూడా ఎక్కువగా ఉండటంతో ఆడియన్స్‌ను ఎంగేజ్ చేస్తుంది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# గర్భిణీలు మునగ పువ్వు తినడం వల్ల పొందే అద్భుత ప్రయోజనాలు..!

గర్భధారణ సమయంలో తల్లి ఆరోగ్యకరమైన, పోషకమైన ఆహారాన్ని తీసుకోవాలని పెద్దలు, వైద్యులు తరచూ చెబుతూనే ఉంటారు. గర్భధారణ సమయంలో ఆ స్త్రీ ఎక్కువగా తినాలని కోరుకుంటుంది. వాటిలో కొన్ని అనారోగ్యకరమైనవి వైద్యులు నిషేధించారు. ఈ సమయంలో కొంత మంది మునగకాయను తీసుకుంటారు. ఎందుకంటే ఇందులో చాలా మంచి మొత్తంలో ఆరోగ్యకరమైన పోషకాలు ఉన్నాయని నమ్ముతారు. చాలా మంది మునగకాయను కూరగా లేదా సూప్, సాంబార్ మొదలైన వాటి రూపంలో తీసుకుంటారు. కానీ గర్భిణీ స్త్రీకి మునగకాయ పువ్వులు ఎంత ప్రయోజనకరంగా ఉంటాయో మీకు తెలుసా?

పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది: మునగ పువ్వులో ప్రోటీన్, కాల్షియం, ఐరన్, విటమిన్ ఎ, సి వంటి ముఖ్యమైన పోషకాలు మంచి పరిమాణంలో లభిస్తాయి. ఇవి తల్లి, బిడ్డ ఇద్దరికీ చాలా ముఖ్యమైనవి.

హిమోగ్లోబిన్‌ను పెంచుతుంది: మునగ పువ్వులలో మంచి మొత్తంలో ఇనుము ఉంటుంది. ఇది గర్భధారణ సమయంలో రక్తహీనతను నివారించడానికి, హిమోగ్లోబిన్ స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతుంది.

ఎముకల ఆరోగ్యానికి సహాయపడుతుంది: మునగ పువ్వులో కాల్షియం, భాస్వరం ఉంటాయి. ఇవి ఎముకలను బలోపేతం



చేయడానికి చాలా సహాయపడతాయి. ఇది గర్భధారణ సమయంలో చాలా ముఖ్యమైనది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇది ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. కాబట్టి, నిపుణుల అభిప్రాయం ప్రకారం, గర్భిణీ స్త్రీలు ఖచ్చితంగా మునగ పువ్వులను తినాలని నిపుణులు చెబుతున్నారు.

జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: మునగ పువ్వులో ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను నిర్వహించడానికి, మలబద్ధకం నుండి ఉపశమనం కలిగించడానికి, ఆకలిని పెంచడానికి సహాయపడుతుంది.



# గుమ్మడి గింజలు తింటున్నారా..?

నేటి బిజీ జీవితంలో ప్రజలు ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్యలు ఒత్తిడి, నిద్ర లేకపోవడం, బలహీనమైన ఎముకలు. అటువంటి పరిస్థితిలో మీరు మీ ఆహారంలో చిన్న మార్పులు చేస్తే ఆరోగ్యంపై పెద్ద ప్రభావాన్ని చూడవచ్చు. ఈ మార్పులలో ఒకటి గుమ్మడికాయ గింజల వినియోగం. ఆయుర్వేదం, ఆధునిక శాస్త్రం రెండూ దాని ప్రయోజనాలను వివరిస్తున్నాయి..గుమ్మడికాయ గింజలను పోషకాల నిధిగా పరిగణిస్తారు నిపుణులు. గుమ్మడికాయ గింజలను పోషకాల నిధిగా పరిగణిస్తారు. మెగ్నీషియం, జింక్, ఐరన్, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీఆక్సిడెంట్లు వీటిలో పుష్కలంగా లభిస్తాయి. అయితే, ఇప్పటి వరకు ఈ గింజలను పచ్చిగా లేదంటే.. కొంచెం వేయించి తిని ఉంటారు. కానీ.. వీటిని రాత్రిపూట నానబెట్టి ఉదయాన్నే తినడం వల్ల శరీరానికి రెట్టింపు ప్రయోజనాలు లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. గుమ్మడికాయ గింజల్లో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది మెదడులోని 'సెరోటోనిన్', 'మెలటోనిన్' హార్మోన్ల స్థాయిలను పెంచుతుంది. ఇది మంచి నిద్ర, మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది.. దీని వినియోగం ఒత్తిడి లేదా నిద్రలేమితో బాధపడేవారికి చాలా ప్రయోజనకరం. రాత్రి పడుకునే ముందు నానబెట్టిన గుమ్మడికాయ గింజలను తింటే, నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది. ఈ విత్తనాలలో ఎముకల ఆరోగ్యానికి అవసరమైన మెగ్నీషియం, జింక్ పుష్కలంగా ఉంటాయి. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఎముకల బలాన్ని పెంచుతుంది. ఇది ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలను నివారిస్తుంది. వయసు పెరిగే కొద్దీ ఎముకల బలహీనతతో బాధపడే అవకాశం ఎక్కువగా ఉన్నందున ఇది మహిళలకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. గుమ్మడి గింజల్లో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్ గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. అలాగే, ఫైబర్ జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తుంది. మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. జింక్, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే గుమ్మడికాయ గింజలు శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇది శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తుంది. గాయాలను త్వరగా నయం చేయడంలో సహాయపడుతుంది. దీనితో పాటు, వాటిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా చేస్తాయి. ఇది ముడతలు, అకాల వృద్ధాప్య సమస్యను తగ్గిస్తుంది. గుమ్మడి గింజలను రాత్రంతా నానబెట్టి తినడం మంచిది. దీని కోసం, 1 నుండి 2 టీస్పూన్ల విత్తనాలను నీటిలో నానబెట్టి, నిద్రపోయే ముందు తినండి.





# అరటి పండ్లు ఈ టైంలో తిన్నారంటే..

అరటిపండు చాలా మందికి ఇష్టమైన పండు. ఈ పండులో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా మలబద్ధకం సమస్యలు ఉన్నవారు క్రమం తప్పకుండా అరటిపండు తినడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. అరటిపండ్లు పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. వాటిలో పొటాషియం, విటమిన్ బి6, ఫైబర్, మెగ్నీషియం అధిక మొత్తంలో ఉంటాయి. అయితే అరటిపండ్లను ఎక్కువగా తినడం డయాబెటిక్ రోగులకు అంత మంచిది కాదు. కానీ దాని ప్రభావం మీరు అరటిపండ్లు ఎప్పుడు, ఏ టైంలో తింటారనే దానిపై ఆధారపడి ఉంటుంది. ఎలాగంటే..? ఉదయం బ్రేక్ ఫాస్ట్‌కి ముందు లేదా బ్రేక్ ఫాస్ట్‌లో భాగంగా అరటిపండు తినడం వల్ల ఉదయం ఆకలిని నియంత్రించవచ్చు. అరటిపండులో దాదాపు 3 గ్రాముల ఫైబర్ ఉంటుంది. అరటిపండ్లలోని ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఇది మీ కడుపు అధిక సమయం పాటు నిండి ఉండేలా చేస్తుంది. అరటిపండ్లలో పొటాషియం, విటమిన్ దీ6 కూడా అధికంగా ఉంటాయి. ఇవి శక్తి, జీవక్రియ, రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. వ్యాయామం చేసే ముందు త్వరగా శక్తిని పెంచుకోవాల్సిన అవసరం ఉంటుంది. వీరికి అరటిపండ్లు సరైనవి. వాటిలోని కార్బోహైడ్రేట్లు కేవలం 1530 నిమిషాల్లో జీర్ణమవుతాయి. త్వరగా శక్తిని పెంచుతాయి. అందుకే జిమ్‌కు వెళ్లేవారికి అరటిపండ్లు ఇష్టమైన పండు. వాటిలోని కార్బోహైడ్రేట్లు, పొటాషియం కండరాల పనితీరుకు సహాయపడతాయి. భోజనంతో పాటు అరటిపండ్లు తినడం వల్ల జీర్ణక్రియకు సహాయపడుతుంది. ప్రేగులలోని ప్రయోజనకరమైన బ్యాక్టీరియాను పోషిస్తుంది. పచ్చి అరటిపండ్లలోని రెసిస్టెంట్ స్టార్చ్ ప్రీబయోటిక్‌గా పనిచేస్తుంది. కానీ అరటిపండ్లు మాత్రమే తింటే, రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరుగుతాయి. ముఖ్యంగా సున్నితంగా ఆరోగ్యం ఉన్నవారు ఈ విషయంలో కాస్త జాగ్రత్తగా ఉండాలి. కాబట్టి ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులతో (పెరుగు లేదా గింజలు వంటివి) అరటిపండ్లు తినడం వల్ల శక్తి నెమ్మదిగా విడుదల అవుతుంది. నిద్ర పట్టడం లేదా? అరటిపండు దీనికి సమాధానం కావచ్చు. దీనిలోని మెగ్నీషియం, పొటాషియం కండరాలను సడలిస్తాయి. విటమిన్ దీ6 మెలటోనిన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. ఇది నిద్రను నియంత్రించడంలో ప్రభావవంతంగా ఉంటుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఖాళీ కడుపుతో బాగా పండిన అరటిపండు తినడం వల్ల అకస్మాత్తుగా శక్తి పెరుగుతుంది. ఆ తరువాత వేగంగా తగ్గుతుంది. దీనివల్ల శరీరం బలహీనంగా అనిపించవచ్చు. కొంతమందికి జీర్ణ సమస్యలు కూడా ఉండవచ్చు. కాబట్టి ఖాళీ కడుపుతో అరటిపండు తినడం కంటే దానితో పాటు కొంత ప్రోటీన్ తీసుకోవడం మంచిది. అరటిపండు నిస్సందేహంగా ఆరోగ్యకరమైన రోజువారీ చిరుతిండి. కానీ ఏ సమయంలో తీసుకుంటారు అనేది కూడా చాలా ముఖ్యం.



# కాఫీతో ఈ స్నాక్స్ తినే అలవాటు ఉందా?

కాఫీ ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది. దాదాపు ప్రతి ఇంట్లో కాఫీ లేకుండా ఒక్క రోజు కూడా గడవదు. చాలా మందికి ఉదయం నిద్రలేచిన వెంటనే కాఫీ తాగే అలవాటు ఉంటుంది. అయితే చక్కెర, పాలు లేకుండా బ్లాక్ కాఫీ తాగాలని పోషకాహార నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. కాఫీ తాగే ముందు లేదా ఆ తర్వాత కొన్ని రకాల ఆహారాలు తినకూడదని పోషకాహార నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే కాఫీలోని పదార్థాలు ఆహారాలలోని పోషకాలను గ్రహించకుండా నిరోధిస్తాయి. మీరు కాఫీ ప్రియులైతే కొన్ని రకాల ఆహారాలను కాఫీతో కలిపి తినడం వెంటనే మానుకోవాలి. కాఫీతో ద్రాక్షపండు, నారింజ వంటి సిట్రస్ పండ్లను కలపవద్దు. అలా చేయడం వల్ల శరీరంలో ఆమ్లత్వం పెరుగుతుంది. ఇది జీర్ణ సమస్యలను కూడా కలిగిస్తుంది. అలాగే మీరు ఎప్పుడైనా ఎర్ర మాంసం తింటే, పొరపాటున కాఫీ తాగకూడదు. దీనివల్ల మాంసం జీర్ణం కావడం ఆలస్యం అవుతుంది. ఎర్ర మాంసం ఐరన్ శోషణలో కూడా సమస్యలు వస్తాయి. అయితే బ్లాక్ కాఫీ తాగవచ్చు. కానీ పాలతో కాఫీ తాగకూడదు. పోషకాహార నిపుణులు చెప్పేది ఇదే.. ఎందుకంటే పాలతో కాఫీ తాగడం వల్ల పాలలో కాల్షియం శోషణకు ఆటంకం కలుగుతుంది. స్నాక్స్, జంక్ ఫుడ్ లేదా వేయించిన ఆహారాలు తిన్న తర్వాత కాఫీ తాగడం మానుకోవాలి. ఇది రక్తప్రవాహంలో అసాధారణంగా కొవ్వు పేరుకుపోవడానికి దారితీస్తుంది. ధాన్యాలు తిన్న తర్వాత కాఫీ తాగడం ఎప్పుడూ మంచిది కాదు. ఇది ధాన్యాలలోని విటమిన్లు, ఖనిజాలను సరిగ్గా గ్రహించకుండా నిరోధిస్తుంది.





# కిడ్నీ సమస్యలు రాకూడదంటే..!

ఆరోగ్యకరమైన ఆహారాల్లో కీర ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుంది. అందుకే వైద్యులు కూడా దీన్ని క్రమం తప్పకుండా తినమని చెబుతారు. దీనిని సలాడ్, జ్యూస్ రూపంలో తీసుకోవచ్చు. ఇందులో విటమిన్ బి, విటమిన్ సి, విటమిన్ కె, పొటాషియం వంటి అనేక ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. కీరతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయని నిపుణులు అంటున్నారు. డయాబెటిస్ ఉన్నవారు తరచుగా మూత్ర విసర్జనకు సంబంధించిన సమస్యలను ఎదుర్కొంటారు. వీరు తరచుగా మూత్ర విసర్జన చేయడం వల్ల శరీరంలో నిర్జలీకరణం జరుగుతుంది. ఈ సమస్యను నివారించడానికి కీర దోస క్రమం తప్పకుండా తినాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. క్రమం తప్పకుండా కీర దోస తినే అలవాటు ఉన్నమారి ఆరోగ్యం పదిలంగా ఉంటుంది. ముఖ్యంగా మధ్యాహ్నం ఆహారం ముందు దానిని తీసుకోవడం మంచిదని పోషకాహార నిపుణులు అంటున్నారు. దోసకాయలో 95% నీరు ఉంటుంది. ఇది శరీరం నుండి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. కీర దోసలో ఉండే ఫైబర్ కంటెంట్ జీర్ణ ప్రక్రియకు సహాయపడుతుంది. దీన్ని తినడం వల్ల మలబద్ధకం వంటి సమస్యల నుండి బయటపడవచ్చు. రాత్రిపూట దోసకాయలు తినకపోవడానికి ప్రధాన కారణం దానిలోని శ్లేష్మం. మధ్యాహ్నం, సాయంత్రం తర్వాత శారీరక శ్రమ తగ్గుతుంది కాబట్టి, వీలైనంత వరకు మధ్యాహ్నం ముందు వాటిని తీసుకోవడం మంచిది. అంతేకాకుండా, రాత్రిపూట వీటిని తీసుకుంటే వాటిలోని ఫైబర్ కంటెంట్ జీర్ణం కావడం కష్టమవుతుంది. ఫలితంగా ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు పెరుగుతాయి. ఎక్కువగా నీరు తాగడం కుదరకపోతే కీర దోస తీసుకోవడం వల్ల శరీరంలో నీటి కొరతను అధిగమించడానికి సహాయపడుతుంది. ఇది చర్మ అలెర్జీలు, వడదెబ్బల నుండి ఉపశమనం అందిస్తుంది. ఈ సమస్యలు తలెత్తినప్పుడు కీర దోస తినడం చాలా మంచిది. అంతే కాదు ఇది మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. కీర దోస తినడం వల్ల శరీరం నుండి విష పదార్థాలు తొలగిపోయి శరీర వ్యవస్థ సజావుగా పనిచేస్తుంది. కీర దోస రసం తాగడం వల్ల మూత్రపిండాలు కూడా ఆరోగ్యంగా ఉంటాయి.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in